నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
ఆదివారం 16 జూలై 2023
1

## బీఆర్ఎస్ నుండి ఎంపీపీ సస్పెండ్



నవతెలంగాణ-చెన్నారావుపేట

బీఆర్ఎస్‌పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతు న్న ఎంపీపీ బాదావత్ విజేందర్, తొగర్ చెన్నారెడ్డిలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుండి బహిష్కరి స్తున్నట్లు మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి, మండల ఆర్ఎస్ ఎస్ కన్వీనర్ బుర్రి తిరుపతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్లు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిపై వీధి కుక్కల దాడి



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి సుందరయ్య నగర్‌లో శనివారం ఓ చిన్నారిపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడిచేసి తీవ్రంగా గాయపరి చాయి. సుందరయ్య నగర్ కు చెందిన ఎక్కాలదేవి భాస్కర్,సౌజన్య దంపతుల కుమార్తె భానుశ్రీ (10) శనివారం అదే కాలనీలో ఉంటున్న అమ్మమ్మ ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. ముఖంపై, కాళ్లపై తీవ్రంగా కరిచి చెట్లపొదల్లోకి లాక్కెలుతుండగా స్థానికులు చూసి ఆమెను కాపాడారు. అనంతరం భానుశ్రీకి కుటుంబ సభ్యులు ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స చేయించారు. కుక్కల దాడి విషయం తెలుసుకున్న బీజేపీ 14వ డివి జన్ అధ్యక్షుడు కొత్తకొండ రాజు, హన్మకొండ విజయ్‌కుమార్, సిరిగిరి జంపయ్య, పోలెపాక రమేష్, చల్లా రాజు, తరాల కుమార్, తదితరులు భానుశ్రీని పరామర్శించి, ఆర్థికసహాయం అందించి అధికారులుతగుచర్యలు తీసుకోవాలని కోరారు.

# కేసీఆర్ చావమంటే చస్తా

## మానుకోట బీఆర్ఎస్‌లో గ్రూపులు లేవు : ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ లో గ్రూపులు లేవని అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారిస్తానని పార్టీకి సీఎం కేసీఆర్ బాస్ అని ఆయన చావ మంటే చస్తానని... వాళ్లచస్తారా... అని ప్రత్య ర్థి వర్గీయులకు మహ బూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సవాల్ చేశా రు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ని ర్వహించిన పార్టీ కార్యక ర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలలో చి న్నచిన్న సమస్యలు వ్యక్తిగ త సమస్యలు ఉన్నాయని వాటిని నాదృష్టికి తీసుకుని వస్తే పరిష్కారం చేస్తాన న్నారు. తల్లిదండ్రులు పిల్లలు తప్పు చేస్తే మందలి స్తారని బుద్ధి చెబుతారని అంతమాత్రాన వారంటే ఇ ష్టం లేక కాదు కోపం కాదని వారు కష్టాలలో ఉంటే ఆదుకుంటారని అలాగే పార్టీ కార్యకర్తల్లో కూడా బేదా భిప్రాయాలు అవి గ్రూపులో వర్గాలు కాదని అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టానని కడుపులో పెట్టి చూసుకునే బాధ్యత నాది అని శంకర్ నాయక్ అన్నారు.

నియోజకవర్గంలో ఏదైనా సమస్య ఉంటే తానే నేరుగా సీఎంవద్దకు వెళ్తానని నాకు ఎలాంటి మధ్య వర్తులు లేరని మా బాస్ కేసీఆర్ అని ఓన్లీ వన్ బాస్ కేసీఆర్ అని శంకర్‌నాయక్ అన్నారు. కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడమే లక్ష్యంగా ఉన్నానని అ న్నారు. పార్టీ కన్నతల్లి లాంటిదని పార్టీ బాగుంటే మ నం బాగుంటామని అన్ని సమస్యలు పరిష్కరిస్తారని కార్యకర్తల ఏదైనాసమస్య ఉంటే నేరుగా తనను సం ప్రదించాలని కేసీఆర్‌ను దీవించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి లూ నావత్ ప్రియాంక, కౌన్సిలర్ గద్దె రవి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పరకాల బీఆర్ఎస్‌లో రచ్చ.. ఉద్యమకారుడిపై దాడి





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు రచ్చకెక్కింది. ఒకవైపు ఉద్యమకారులు, మరో వైపు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకునే పరిస్థితి ఉత్పన్నమైంది. గత కొద్దిరోజులుగా పరకాల బీఆర్ఎస్‌పార్టీ టికెట్‌ను ఉద్య మకారుడైన నాగుర్ల వెంకటేశ్వర్‌రావుకు ఇవ్వాలని ఉ ద్యమకారులు డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో శుక్రవారం ఇద్దరు ఉద్యమకారులను పార్టీ నుండి 'చల్లా' సస్పెండ్ చేశారు. రాత్రి 10.00 గంటలకు ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ప్రధాన రహదారిలోని ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నేత బాబుమియా(చిరంజీవి) ఇంటిపై ఒగ్లాపూర్ సర్పంచ్ కుమారుడు, బిఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి తన అనుచరు లతో వచ్చి దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ మేరకు ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బిఆర్ ఎస్ వర్గపోరు మరోమారు చర్చనీయాంశంగా మా రింది. గూడెప్పాడ్ క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన 'నా గుర్ల' ఫ్లెక్సీలను చించివేశారు. నాకు ప్రాణహాని వుం దని బాబుమియా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ రాజకీయాలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇదిలావుంటే గీసుగొండ మండ లం ధర్మారంలో ఉద్యమకారుడు 'నాగుర్లకే పార్టీ టికె ట్ ఇవ్వాలని ఉద్యమకారులు వరంగల్-నర్సంపేట రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల నియోజ కవర్గ బిఆర్ఎస్ వర్గ పోరు రోడ్డున పడింది. గత కొద్ది రోజులుగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా ఉ ద్యమకారుల పేరిట సమావేశాలు నిర్వహించి పార్టీ టికెట్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావుకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల వరంగల్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వచ్చిన సందర్భంగా కాక తీయ మెగాటెక్స్‌టైల్స్ పార్క్‌లో జరిగిన సమావేశంలో 'చల్లా'కు పార్టీ టికెట్‌ను ఖరారుచేసిన విషయం తెలి సిందే. పరకాల నియోజకవర్గంలో 'చల్లా'కు పోటీ లే దని, మీసాలు మెలేసేవాళ్లు కూడా పారిపోయారని వ్యాఖ్యానించిన విషయం విదితమే.

ఈ నేపథ్యంలోనే పరకాల నియోజకవర్గం బి ఆర్ఎస్‌లో అసమ్మతి బహిర్గతమైంది. రైతు రుణ క మిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గతంలో భూపా లపల్లి నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డారు. తాజాగా వరంగల్ మున్సిపల్ కార్పొరే షన్ మేయర్ పదవిని కూడా ఆశించినా అది కూడా దక్కలేదు. ఇప్పుడు పరకాల నియోజకవర్గంలో ఎమ్మె ల్యే టికెట్‌ను 'నాగుర్ల' ఆశిస్తున్నారు. ఈ క్రమంలో చాప కింద నీరులా పార్టీ నేతలు, కార్యకర్తలతో గోప్యంగా తన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఉద్యమకారుల పేరిట నియోజక వ ర్గంలో బహిరంగంగా సమావేశాలు నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఉద్యమకారులకే పార్టీ టికెట్ ఇవ్వాలని, ఉ ద్యమకారుడైన 'నాగుర్లకే పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేయడం ప్రారంభించారు.

### బాబుమియాపై దాడి..

ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉద్యమకారుల సమావే శాలు పెట్టి 'నాగుర్లకే పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాం డ్ చేసిన ఇద్దరు నేతలను 'చల్లా' సస్పెండ్ చేశారు. దీంతో నిరసన కార్యక్రమాలు పెరిగాయి. ఇదే క్రమం లో 'చల్లా' అనుచరుడు శ్రీధర్‌రెడ్డి గూడెప్పాడులోని ఎండి.బాబుమియా (చిరంజీవి) ఇంటిపై శుక్రవారం రాత్రి 10.00 గంటలకు తన అనుచరులతో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఇంట్లోని ఫర్నీచర్, దుకా ణంలోని సామాన్లు చిందరవందగా పడేసి దాడికి యత్నించారు. బాబుమియాపై దాడికి యత్నం చేస్తు న్న క్రమంలో భార్య మహ్మద్ షహీదా బేగం సెల్‌లో రికార్డు చేస్తుండడంతో అక్కడినుండి నిష్క్రమించారు.

### 'చల్లా' అనుచరులను శిక్షించాలి : బాబుమియా

ఉద్యమకారుడు 'నాగుర్ల'కు పార్టీ టికెట్ ఇవ్వాల ని సమావేశాలు పెడుతున్నందుకే ఎమ్మెల్యే చల్లా తన అనుచరులతో నాపై దాడి చేయించాడని ఎండి బా బుమియా ఆరోపించారు. 'చల్లా' అనుచరులతో నాకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నా భా ర్య దాడికి సంబంధించి రికార్డు చేయకపోతే నన్ను చంపేవాళ్లన్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్య మంలో పాల్గొన్నానని, 2010లో నాకు ఆరోగ్యం బా గోలేకపోతే 'నాగుర్ల' రూ.50 వేలు ఆర్థిక సాయం చే శారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ అడుగుతు న్నానని, నాకు పనిచేయాలని 'నాగుర్ల' అడిగినందుకే పనిచేస్తున్నానన్నారు.

### ధర్మారంలో ఉద్యమకారుల రాస్తారోకో

ఉద్యమకారులపై సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని, ఉద్యమకారుడు 'నాగుర్ల'కు పార్టీ టికెట్ ఇవ్వాలని గీసుగొండ మండలం ధర్మారంవద్ద వరంగల్- న ర్సంపేట ప్రధాన రహదారిపై ఉద్యమకారులు రాస్తా రోకో నిర్వహించారు. 'నాగుర్ల' నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దళిత నేత లను సస్పెండ్ చేయడాన్ని తప్పుపట్టారు. ఈ సంఘ టనలతో పరకాల బీఆర్ఎస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్‌తూర్పు, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోనే వర్గపోరుండగా, తాజాగా పరకా ల నియోజకవర్గం వర్గపోరు బహిర్గతమైంది.

# ప్రాణాలైన అర్పిస్తాం... కంపెనీలు పెట్టనీయం

- స్వార్థం కోసం స్టోన్ క్రషర్లకు అనుమతులు మంజూరు చేస్తున్నారు
- దుమ్ముధూళి, శబ్దకాలుష్యంతో చస్తున్న ప్రజలు
- అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పొల్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీతను నిలదీసిన గ్రామస్తులు





నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామాల సమీపంలో ఉన్న గుట్టలకు, స్టోన్ క్రష ర్లకు కాసులకు కక్కుర్తిపడి అధికారులు పరిమిషన్లు ఇ వ్వడంతో బోర్‌బ్లాస్టింగ్ దెబ్బలతోవెలువడే కాలుష్యం, దుమ్ముధూళి పీల్చుకొని ప్రజలు అనారోగ్యాలతో చస్తు న్నారని ఫిర్యాదుచేసినా ఎందుకు క్రషర్లు మూసి వే యలేదంటూ హౌస్ బూజుర్గ్, కటాక్షపురం, మొహ మ్మద్ గౌస్ పల్లి గ్రామస్తులు అధికారులను నిలదీశా రు. శనివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రా మంలో ఇథైల్ తాయారు చేసే కంపెనీలను ఏర్పాటు చేసేందుకు అదనపు కలెక్టర్ సంధ్యారాణి పొల్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత ఏర్పాటు చేసిన ప ర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వ హించారు. చుట్టుపక్కల గ్రామాలైన కటాక్షపూర్, మొ హమ్మద్‌గౌస్‌పల్లి,హౌస్ బూజుర్గ్,నేరేడుపల్లి గ్రామాల ప్రజలు హాజరయ్యారు. సమావేశంలో ఇక్కడ ప్రజల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇథైల్ ఆ యిల్‌తోపాటు రంగుల కంపెనీలను ఏర్పాటు చేస్తు న్నామని అనడంతోనే ప్రజలందరు ఒకేసారి ఇక్కడ ఎ లాంటి కంపెనీలను ఏర్పాటు చేయవద్దు అంటూ అ ధికారులతో వాగ్వాదానికి దిగారు. మీ స్వార్థం కోసం గుట్టలకు స్టోన్‌క్రషర్లు ఏర్పాటు చేసుకునేందుకు అను మతులు ఇవ్వడంతో వారి పెట్టె బోర్ బ్లాస్టింగ్ దెబ్బల కు మా గృహాల గోడలకు పగుళ్లు రావడంతో పాటు ఆ విషవాయువును పీల్చుకున్న ప్రజలు క్యాన్సర్ లాం టి వ్యాధిబారినపడి చనిపోతున్నారని ఎన్నిసార్లు ఫి ర్యాదు చేసినా రాని అధికారులు మెస్సర్స్ ఓరుగల్లు బయోఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పర్మిషన్ ఇవ్వడానికి అధికారులు ఎందుకు వచ్చారని నాలుగు గ్రామాల ప్రజలు అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చే సారు. ఆందోళన చేస్తున్న గ్రామస్తులను అదనపు కలె క్టర్ సంధ్యారాణి జోక్యం చేసుకొని మీరు ఆందోళన చేయవద్దని మీఅభిప్రాయ సేకరణ కోసం వచ్చామ ని మీసమస్యలను ప్రభుత్వానికి నివేదికను అందచే స్తామని మీరు సానుకూలంగా ఉన్నపుడే కంపెనీకి అ నుమతులు వస్తాయని గ్రామా ప్రజలకు భరోసా ఇచ్చారు. అధికారులు కాసులకు కాకతి పడి పర్మిషన్లు ఇస్తే నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని అన్నా రు. ఇక్కడ ఉన్న స్టోన్ క్రషర్లను వెంటనే మూసివే యాలని వాటి వలన మా ప్రాణాలు గాలిలోకలిసి పో తున్నాయని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు.

### పొల్యూషన్ అధికారుల తీరుపై మండిపాటు

స్టోన్ క్రషర్ల యజమానులు ఇచ్చే మామూళ్లకు కాకతి పడి పొల్యూషన్ సర్టిఫికెట్ ఇవ్వడం వలన బోర్ బ్లాస్టింగ్‌లతో వెలువడే కాల్యుష్యం,దుమ్ము ధూళి ని పీల్చుకున్న మనుషులతో పాటు పక్షులు కూడా చ నిపోతున్నాయని పలుగ్రామాల ప్రజలు పొల్యూషన్ అధికారిపై మండిపడ్డారు. చనిపోయిన వారికి పిట్ట కు పెట్టిన కూడా పక్షులురాకుండా పోయాయని వా రి ఆత్మ ఎంతో ఘోషిస్తుందని అధికారుల ముందు నాలుగు గ్రామాల ప్రజలు ఆవేదన వెళ్లబోసుకు న్నారు. మా ప్రాణాలకంటే మీ మామూళ్లకే ఎక్కువ విలువనిస్తున్నారని మా నిరుపేదల బ్రతులు అన్యాయం కావలసిందేనా అని అధికారులను ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత, సర్పంచ్లు మచ్చిక యాదగిరి గౌడ్,ఎస్కె రబియాబీ, కాంగ్రెస్ నేతలు మొహమ్మద్ గాఫుర్,షరీఫ్,దామెర రాజు, బీఆర్ఎస్ నాయకులు కొమ్మిడి మోహన్ రెడ్డి, హుస్సేన్ నాలుగు గ్రామాల ప్రజలు, అధికారులు భా రీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.

## తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436 32 లను సర్వే చేసి హద్దులు గుర్తించా లని సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం పేదలు వేసిన గుడిసె ప్రాంతాలను సందర్శించి ఆయన మాట్లాడారు కలెక్టర్ ఆదే శాలు ఉన్నప్పటికీ నెక్కొండ తహశీల్దార్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది ఎందుకు పూనుకోకపోవడం ఆంతర్యం ఏమిటో ప్రజలు ఆలోచించాలని ఆయన పేర్కొన్నా రు. సర్వేపనులు చేపట్టకుంటే సోమవారం రోజున తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామంలోని వివిధ వార్డులకు చెందిన పేదలు కవిత రామక్క సాంబ లక్ష్మి ఎల్లమ్మ సోమలక్ష్మి హాయ్



మా సునీత కవిత సంధ్య సాయమ్మ నరసమ్మ సారమ్మ జంపయ్య యాకయ్య వెం కన్న రాజు గోపి బాలు రాజు జమాల్ సర్వర్ జాబర్ రామచంద్రన్‌పాల్గొన్నారు.

## తూకంలో మోసాలను అరికట్టాలి

### సీపీఎం ఆధ్వర్యంలో రేషన్ షాపు ముందు ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

పేద ప్రజలకు ప్రభుత్వం అందించే చౌక ధారల దుకాణం లో ప్రజలను తూకంలో మోసం చేయడాన్ని నిరసిస్తూ శనివారం సీపీఎం పార్టీ రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో రేషన్ షాప్ ముం దు వినియోగదారులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ రామన్నపేటలోని షాప్ నెంబర్ 250 సత్యం డిపోలో తూకంలో మోసం చేస్తుండడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో తూకంలో మోసాన్ని బయటపెట్టి షాపు ముందు బైటయించరు. ఈ కార్యక మాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు బాబు మాట్లాడుతూ షాపునెంబర్ 250 సత్యం డిపోలో కొన్ని సంవత్సరాలుగా అవకతవకలు జరుగు తున్నాయని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు విన్న వించుకున్న చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఒక కుటుంబంలో రేషన్ కా ర్డులో నలుగురు ఉంటే 6 కిలోల చొప్పున 24 కేజీల బియ్యం అందించాల్సి ఉండగా కేవలం 12కిలోల బియ్యం ఇస్తూ 24 కిలోలుగా తూకంలో చూపెడుతు న్నారన్నారు. కాంటాకొట్టిన బియ్యాన్ని దొడ్డి దారిన అమ్ముకుంటూ వేల రూపా యలు అక్రమంగా సంపాదిస్తున్నారని దీనిపై ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తూకంలో మోసం చేస్తూ ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని దోచుకుంటున్న 250 రేషన్ షాపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విజయ, నల్ల రేణుక రాజమణి , జుబేదా బేగం, రాజేశ్వరి, రాజకల, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీని సీఎంగా ప్రకటించిన పార్టీకే మద్దతిస్తాం




నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే ఎన్నికల్లో బీసీని సీఎంగా ప్రకటించిన పార్టీకే మే ము మద్దతిస్తామని బీసీ సంక్షే మ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వే ణుగోపాల్‌గౌడ్ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో జ రిగే బీసీ రాజకీయ ప్లీనరీ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గము నుండి తరలి వెళ్తున్న బస్‌లకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55శాతం ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా ఇప్పటివరకు బీసీల్లో ఏ ఒక్కరిని కుడా సీఎంగా ఏ రాజకీయ పార్టీ చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే బీసీల జనాభా ప్రాతిపదికన ఏ పార్టీ కూడా ఎమ్మెల్యే సీట్లు, ఎంపీ సీట్లు ఇవ్వట్లేదని 50శాతం ఇవ్వాల్సిన (60) సీట్లలో కేవలం 15-20 శాతం (20) సీట్లు మాత్రమే ఇచ్చి బీసీలను చాలా మోసం చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే బీసీని సీఎం చేస్తామని 60 ఎమ్మెల్యే సీ ట్లు ఇస్తామని చెబుతుందో ఆ పార్టీ వెనకే ఉంటారన్నారు. శనివారం హైదరాబాద్ తరలి వెళ్ళిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, అన్నారపు యాకయ్య, తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్, తమ్మేలా శోభరాణి, సులోచన, పంజాల మధు గౌడ్, లక్కాకుల రమేష్, చింతనిప్పుల బిక్షపతి, ఆముదలపల్లి మల్లేశం, ఎరుకొండ రమేష్, పాలడుగు అనిల్, తాళ్ళపెల్లి రమేష్, బుర్ర శ్రీనివాస్, హరికష్ణ, ధనుంజయ్ బీసీ కార్యకర్తలు తరలి వెళ్లారు.

# నకిలీ వైద్యుల చేతుల్లో ప్రజా ఆరోగ్యం వద్దు : ఐఎంఏ

## అర్హత లేని వారి వల్లే ఆర్థికంగా, మానసికంగా ఆరోగ్యకరంగా దెబ్బ తింటున్న ప్రజలు

## ఆర్ఎంపీ, పీఎంపీలకు కమ్యూనిటీ పారామెడిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాల ఆరోగ్యానికి ముప్పు తల పెట్టేలా అర్హత లేని ఆర్ఎంపి, పిఎంపిలకు కమ్యూనిటీ పారామెడిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా శి క్షణను ఇచ్చి ప్రజలకు వైద్య సేవలు అం దించేలా చేస్తామన్న నిర్ణయాన్ని ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఐఎంఏ పిలుపులో భాగం గా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శని వారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇండ యన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కమిటీ సభ్యులు, వివిధ అసోసియేషన్ లో ప్ర తినిధులు పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఇండియన్ మెడికల్ అసోసి యేష న్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు వద్దిరాజు రాకేష్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టే ఆర్ఎంపి, పిఎంపిలకు వైద్య సేవలపై శిక్షణ ఇచ్చి పేద ప్రజలకు చికిత్స అందించాలనుకోవడం మంచిది కాదన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించినట్లుగా అర్హతలేని వైద్యులకు శిక్షణ ఇవ్వడం అనేది ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చే ప్రక్రియ అని అన్నా రు. ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ ఇచ్చే జీవో 428 జీ ఓ ని వెనక్కి తీసుకోవాలని ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అర్హత లేని నకిలీ వైద్యులు అం దించే చికిత్స వల్ల పేద ప్రజలు ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని ఇలాంటి సంఘటనల వల్ల ప్రజలు ఆరోగ్యంగా దెబ్బ తినడం తో పాటు ఆర్థికంగా దెబ్బతింటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కొత్తమెడికల్ వైద్య కళాశాలను జిల్లాకొకటి తీసుకు వచ్చిందని ఇది హర్షించ దగ్గ విషయమని ఈ కళాశాలలో నుండి అర్హత కలిగిన వైద్యులు ఎంతో మంది బయటికి వస్తుండగా వారి సేవలు వినియోగించుకోవాల్సిన ప్రభుత్వం అర్హతలేని వారి చేతుల్లో ప్రజాఆరోగ్యాన్ని పెట్టాలనుకోవడాన్ని ఏవిధంగా చూడాలని అన్నా రు. ఎంబిబిఎస్, పీజీ, ఎండిలు పూర్తిచేసి న నిష్ణాన్నిత వైద్యులు 70వేల పైచిలుకు ఉన్నారని వారి సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాల్సింది పోయి ఇలాం టి నిర్ణయాలు తీసుకోవడం దేనికి సంకే తం అన్నారు. స్టేట్ వాయిస్ ప్రెసిడెంట్ అశోక్‌రెడ్డి, ఐఎంఏ స్టేట్ జాయింట్ సెక్రె టరీ డాక్టర్ ఆనంద్ బొక్రె డాక్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు పెద్దపెద్ద ఆస్పత్రులను నిర్మిస్తుందని పల్లెల్లో పల్లె దావకానాలు, పట్టణాల్లో బస్తీ దావకానాలు, ప్రభుత్వ దావకానాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టు తుందని సంస్థాగతంగా వచ్చేసరికి ఎంబిబిఎస్ పీజీ వైద్యులు వైద్య శాస్త్రాన్ని చదివి పట్టభద్రులు అయ్యి ప్రభుత్వ తరుపున వైద్య సేవలు అందించడానికి సిద్ధం అవుతుంటే పల్లెల్లో వైద్యులు సేవ చేయడానికి సుముఖంగా లేరని అబద్ధ ప్రచారం చేస్తూ ఆర్ఎంపి పి.ఎం.పి లకు శిక్షణ ఇవ్వాలనుకుని వారితో కలిసి పనిచేయడం ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవడమే అని అన్నారు.

పీజీ చదివే వైద్య విద్యార్థులకు నెల నెల ప్రభుత్వం ట్రైఫాయిడ్ 70 వేల రూపాయలు ఇస్తుందని అదే పల్లె దావకానాలో పనిచేసే వైద్యులకు 40,000 ఇస్తామనడం ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. ఆర్.ఎం.పి పిఎంపి ల వల్ల ప్రజల ప్రాణాలు ముప్పు ఉందనికొందరు శస్త్ర చికి త్సలు చేసి ప్రజలు ప్రాణాపాయం వచ్చే సరికి అలోపతి వైద్యులను ఆశ్రయించి వా రిపై నెట్టివేస్తున్నారని అన్నారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సనత్ కుమార్, డాక్టర్ అజిత్ మహమ్మద్ , డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ దశరథం డాక్టర్ మదన్మోహన్ రాజు డాక్టర్ దిలీప్ కుమార్ డాక్టర్ సుమంత్ డాక్టర్ కరుణాకర్ పాల్గొన్నారు.

# అటవీ హక్కు పత్రాలతో అన్ని పథకాలు వర్తింపు : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

దశాబ్దాల తరబడి పోడు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన రైతుల కు రాష్ట్ర ప్రభుత్వం అటవీ హక్కు పత్రాలు అందజేసి అన్ని రకాల పథకాలకు అర్హులుగా వర్తింపజేస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో మండలంలోని ముత్యాలమ్మ తండా, ఆకుల తండా, ఏనగల్ తండా, ఇంటుకాలపెల్లి, నర్సింగాపురం, కొండ సముద్రం తండా, లైన్ తండాల పరిధిలో 203 ఎకరాలకు 120 మంది పోడు రైతులకు అటవీ హక్కు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల నుంచి ఎన్నో నిర్బంధాల నడుమ సాగు చేసుకొని బ్రతుకుతున్న గిరిజన రైతులకు సీఎం కేసీఆర్ నిండు మనస్సుతో అటవీ హక్కు పత్రాలను అందజేస్తున్నాడని తెలి పారు. ఇకపై హక్కు పత్రం జారీ చేయబడిన రైతులకు భవిష్యత్‌లో ఎలాంటి ఆ టంకాలు రాకుండా అన్ని సాంకేతిక పరమైన పద్ధతిలో హక్కు పత్రాలను అందజ ేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఇకపై సాధారణ పట్టా కలిగిన రైతుకు వర్తిం చిన విధంగానే బ్యాంకులో రుణాలు, రైతు బంధు, రైతు బీమా అందతాయని, ఇతర ప్రభుత్వ పథకాలకు కూడా అర్హులుగా పరిగణించబడుతారన్నారు.

వివిధ కారణాల రీత్య హక్కు పత్రం రాని రైతుల పక్షాణ నిలబడుతామని వారు కూడా యధావిధిగా సాగు చేసుకొనేలా ఎలాంటి ఆటాంకాలు ఎదురుకా కుండా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. పోడుపై హక్కు పత్రాలు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు నిండు మనుస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ మోతె కలమ్మ, నామాల సత్యనారయణ, ఎంపీటీసీ భూక్య వీరన్న, తదితర సర్పంచ్‌లు, గ్రామాల పోడు పట్టాదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరికలు

### ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్




నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆక ర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రం బీఆర్ ఎస్ కార్యాలయంలో 48వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నేతలకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి దాస్యం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిశంకర్, శంకర్, 130 మంది వివిధ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామం అన్నారు. ఇ తర పార్టీల నాయకుల చేరికలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికే అని స్పష్టం చేశా రు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలను, పార్టీ నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. 48వ డివిజన్లో ఇప్పటికే వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని ప్రజల సౌకర్యార్థం రూ.65 కోట్లతో ఆర్‌ఓబి సైతం నిర్మాణం జరుగుతుందని 48వ డివిజన్ ప్రజలు ఇబ్బంది పడకూ డదనే ఆర్‌ఓబి నిర్మాణం పూర్తి చేస్తున్నామని అన్నారు. 48వ డివిజన్లో పార్టీ కార్య క్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ చేరికలు దోహదపడతా యని కొత్త, పాతనాయకులు సమన్వయంతో డివిజన్ ని మరింత అభివద్ధి పథం లో తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రామీణ నీటిపారుదల శాఖ పరిధిలో నియోజకవర్గంలో పురోగతి లో ఉన్న అభివృద్ధి పనులు జులై నె లాఖరులోగా పూర్తి చేయాలని పరకా ల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని వారి నివాసంలో గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలోని ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అనునిత్యం గ్రామాలల్లో ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికెళ్లి నల్లాల ద్వారా వస్తున్న స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు వస్తుందో లేదో పరిశీలించాలన్నారు. ప్రతి పల్లెకూ మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగే విధంగా కషి చేయాలన్నారు. పైప్‌లైన్ల లీకేజీలు, గేట్ వాల్స్ మరియు పలు సమస్యలపై నిరంతర పర్యవేక్షణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాకాలంలో విద్యుత్తు సమస్య ఏర్పడితే దాని ప్రభావం మంచినీటి సరఫరాపై పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి గొప్ప పథకం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

పట్టణానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి, సహకారంతో నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము చేతుల మీదుగా లబ్ధిదారుల అందజేశారు. గోసుల రంజిత్ 32000, రాయరాకుల కటయ్య 16000, మహమ్మద్ మజీద్ 9000, ఈ కార్యక్రమంలో కొమ రమేష్ యాదవ్ ,కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి ,గరికపాటి కష్ణారావు, చల్లా నాగిరెడ్డి , కొణిజేటి బిక్షపతి,తోట సాంబయ్య , తదితరులు పాల్గొన్నారు.




## ఐకేఈఏ స్వీడన్ ప్రతినిధుల బృందం పర్యటన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని మారీ సంస్థ కార్యాలయానికి డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ -ఇండియా ప్రజ్వల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బీ సి సి ప్రాజెక్ట్ ను శనివారం స్వీడెన్ హెడ్ అరవింద్, ఇండియా హెడ్ శ్రీని, డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా డైరెక్టర్ మురళిధర్, అసోసియేట్ డైరెక్టర్ వంశీ కష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ హర్ష కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ ని పరిశీలించారు. మహిళా సంఘాలకు వెర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవడానికి వెర్మీ ప్లాస్టిక్ బెడ్స్‌ని ఉచితంగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఈఒ. రామమూర్తి,కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్న రెడ్డి, పి యు మేనేజర్ శ్రీధర్, ప్రియాంక, సిబ్బంది జా టోతు భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుల్‌ఐటీ విద్యార్థి సాత్విక ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సంపేట



బాసరా త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటారు. మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కిందటేడాది పదోవ తరగతి చదివిన గోపు సాత్విక 9.7 జీపీఏ సాధించి బాసరలో నిత్రిబుల్ ఐటీలో సీటు సాధించింది..శనివారం ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాత్వికకు హెచ్ ఎం జి.శ్రీనివాస్,ఉపాధ్యాయులు రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. ఉపాధ్యాయులు,కే. మనోహర్, సారంగపాణీ, మురళీధర్, దార గణేష్, వాణీ,జ్యోతి, అరుణ, జగన్మోహన్, వెంకన్నలు పాల్గొన్నారు.

## హైలెవెల్ బ్రిడ్జీ పనులను వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని కామారం పెంచికలపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని బిజెపి పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. శనివారం హైలైన్ బ్రిడ్జి పనులను మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం కింద రూ.3.10 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు కాగా ఏప్రిల్ వరకే పూర్తి చేయవలసిన రోడ్డు ఇంతవరకు పూర్తి కాకపోవడం పట్ల మండిపడ్డారు. ఈ రోడ్డు ఆత్మకూర్ నుండి దుగ్గొండి మండలం మీదుగా నర్సంపేటకు లింకు రోడ్డుగా ఉపయోగపడుతుందని వెంటనే పందులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. సకాలంలో పూర్తిచేయని యెడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, బిజెపి ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు గట్టు వేణు, ఓబిసి అధ్యక్షులు వెల్దె సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి రాంబాబు, సుమన్ ,గోల్కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



పౌరసేవలు అత్యంత సులభంగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిఎల్‌పిఒ ప్రభాకర్ సూచించారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశమందిరంలో శనివారం పర్వతగిరి, సంగెం మండలాల పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అధ్యక్షతన పౌర సేవలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. పౌర సేవలు అత్యంత సులభంగా ప్రజలకు అందుబాటులో తేవడానికి వారికి మెలకువలు చెప్పారు.అలాగే గ్రామపంచాయతీలలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్, ట్రేడ్ లైసెన్సులు, బిల్డింగ్ పర్మిషన్స్ , మ్యుటేషన్స్ ఆన్లైన్‌చేయు విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఒ ప్రభాకర్, ఎంపీడీవో సంతోష్ కుమార్ ,ఎంపీ ఓ పాక శ్రీనివాస్, సంగెం ఎంపిఒ కొమురయ్య, డిపిఎం దివ్య పర్వతగిరి, సంగెం మండ లాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన ఎస్సై విజయ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి ఎస్సైగా పనిచేసి బదిలీపై వెళ్లిన దేశిని విజయ్‌కుమార్ గౌడ్ శనివారం రాయపర్తి పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏవి.రంగనాథ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో గర్వంలేకుండా సేవా భావంతో పనిచేసినప్పుడే ప్రజల్లో మంచిగుర్తింపు ఉంటుందన్నారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేస్తూనే మంచి ఉద్యోగిగా పేరు సంపదించినప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఎన్ని ఇబ్బందులతో, ఒత్తిళ్ల మధ్య స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సేవలు అందించాలన్నారు.

## కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చు

### కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి




నిరుపేద విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండల కేంద్రం నేతాజీ శిశు మందిర్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి వెంగళ వెంకటేష్ కుమారు డు తరుణ్ ఐటీ బాసరలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థి అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హసన్‌పర్తి నేతాజి శిశుమందిర్ పాఠశాల కరస్పాండెంట్ వలుస జ్ఞానేశ్వర్‌రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రగతి ట్యుటోరియల్‌లో శిక్షణ పొందిన విద్యార్థి తరుణ్ కష్టపడి చదువుకొని మంచి మార్కులు సాధించి బాసర ఐఐటీలో సీటు సాధించడం హసన్‌పర్తికే గర్వకారణమని అన్నారు. తరుణ్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి నిరుపేద విద్యార్థి కష్టపడి చదువుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. ఉత్తమ పలితాలు సాధించడానికి కృషి చేస్తున్న ట్యూటోరియల్ నిర్వాహకులు వలుస జ్ఞానేశ్వర్‌తో పాటు బోధనసిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థి చదువుకయ్యే ఖర్చులో కొంత నగదును, జ్ఞాపికను కరస్పాండెంట్ జ్ఞానేశ్వర్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ అనుమాండ్ల విద్యాసాగర్, అధ్యాపకులు సంగీత, సమత, కందుకూరి పావని, మనీషా రుశికళ, జోషిక, గౌతమి, రజిత పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పాటించాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-మట్టెవాడ

జనాభా పెరుగుదలతో అభివృద్ధి కుంటుపడుతుందని సంతోషకరమైన సమాజ జీవితం కోసం కుటుంబ నియంత్రణను పాటిద్దాం అని హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరు శనివారం పత్రికలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ సారి 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాల సందర్భంగా మనం ప్రతిజ్ఞ చేద్దాం కుటుంబ నియంత్రణ ను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం" అనే నినాదం తో ముందుకు వెళ్ళడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా మగ వారికి ప్రత్యేక కోత కుట్టు లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతున్నదని కావున అర్హులైన దంపతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియ చేశారు.కుటుంబ నియంత్రణ లో పురుషుల భాగస్వామ్యం పెరగాలని, కోత కుట్టు లేని ఎన్ఎస్‌వి ఆపరేషన్ తో ఎటు వంటి ఇబ్బంది ఉండదని కావున పురుషులు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఆపరేషన్ కు ముందుకు రావాలన్నారు. జూలై 17 న వంగర పిహెచ్‌సి లో, 18 న హసన్ పర్తి పిహెచ్‌సి లో, 19 న కమలాపూర్ పిహెచ్‌సి లో, 22 న సిహెచ్‌సి పరకాల లో, 24 న ధర్మసాగర్ పిహెచ్‌సి లో, 26 న ఐనవోలు పిహెచ్‌సి లో, 27 న ఆత్మకూర్ పిహెచ్‌సి లో పురుషుల కోసం ఎన్ఎస్‌వి క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియ చేశారు.

# నకిలీ జీపీఏతో భూకబ్జా - కబ్జాదారుల అరెస్ట్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నకిలీ జీపీఏను సృష్టించి భూ కబ్జాకు పాల్పడిన ముఠాను వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి తెలిపారు. శనివారం హన్మకొండ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బారి మాట్లాడుతూ ఈ కేసులో హన్మకొండ విజయనగర కాలనీకి చెందిన వేల కేదారేశ్వర్‌రావు, వడ్డేపల్లి త్రికుట రెసిడెన్సీకి చెందిన ఆడెపు సతీష్‌కుమార్, సాజద్ పాషా, వరంగల్ డాక్టర్స్ కాలనీకి చెందిన ముజమ్మియిల్ అహ్మద్, కరీంనగర్ బెజ్జంకికి చెందిన ఐలెని శ్రీకాంత్‌రెడ్డి, అలంకానిపేటకు చెందిన ఎడిటర్ చీకటి శివ, తెలంగాణ గ్రాఫిక్స్ యజమాని సురేష్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి నుండి 15 నకిలీ రబ్బర్ స్టాంప్‌లు, 3 సెల్‌ఫోన్లు, భూమికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. హన్మకొండకు చెందిన వడ్డేపల్లి శివారులోని సర్వేనెంబర్ 12లోని సప్తగిరి కాలనీలో గల లే ఔట్ ప్లాంట్ నెంబర్ 34లోని 200 గజాలను రాపర్తి సురేష్ తన అన్న కూతురు రాపర్తి సహజ దగ్గర నుండి, ప్లాట్ నెంబర్ 35లోని 226 గజాల స్థలాన్ని కోమందల సునీల్‌రెడ్డి తన అత్త నుండి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. నాటి నుండి ఆ భూమి వారి ఆధీనంలో వుందని, అనంతరం ఒకరోజు కొందరు తెలియని వ్యక్తులు ఈ భూమి మాదేనని వారిపై దౌర్జన్యం చేసి గొడవకు దిగారన్నారు. వేల కేదారేశ్వర్‌రావు, ఆడెపు సతీష్ కుమార్, షాజద్ పాషా ఈ భూమి మాదేనని పట్టాదారుడు పింగిలి జయచంద్రారెడ్డి, అతని కుమారుడు కార్తీక్‌రెడ్డి జీపీఏ చేశాడని, అన్ని పత్రాలు మా వద్ద వున్నాయని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. దీంతో బాధితులు వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి.రంగనాథ్‌ను ఆశ్రయించడంతో ఆయన ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితేందర్‌రెడ్డి దర్యాప్తు చేయగా వేల కేదారేశ్వర్‌రావు, సతీష్‌కుమార్, సాజద్ పాషాలు కలిసి 34, 35 ప్లాట్లను ఆక్రమించుకోవడానికి వరంగల్ డాక్టర్స్‌కాలనీ 2కు చెందిన ముజ్మయిల్ అహ్మద్‌ను పట్టాదారు కుమారుడు పింగిళి కార్తీక్‌రెడ్డిగా నకిలీ ఆధార్ కార్డును సృష్టించి, మరో నిందితుడైన వల కేదారేశ్వర్‌రావుకి ప్లాట్ నెంబర్ 34, 35లపై రిజిస్ట్రేషన్ ఆఫీసులో జీపీఏ చేయించాడన్నారు. అనంతరం కేదారేశ్వర్‌రావు ఆ స్థలాన్ని సాజద్ పాషాకు రూ.27లక్షలతో సేల్ డీడ్ చేశాడన్నారు. ఈ ప్లాట్‌ను బ్యాంకులో పెట్టి సాజద్‌పాషా బ్యాంకు నుండి రుణం పొందాడన్నారు. దీనికి సంబంధించి కెయు పోలీసు స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితేందర్‌రెడ్డి, హన్మకొండ ఎసిపి కిరణ్ పాల్గొన్నారు.

## మేరు కులస్తులకు లక్ష ఆర్థిక సహాయం అందించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

మేరు కులస్తులందరికి ప్రభుత్వం లక్ష ఆర్థిక సహాయం అందించాలని మేరకుల సంఘల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పెద్యాల హరి ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి కమిటీలు ఎన్నుకొని ఆత్మకూరు మండల అధ్యక్షులుగా రామగిరి రాజు కుమార్,ప్రధాన కార్యదర్శి తల్లా రమేష్, ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్కూల్స్, గురుకుల పాఠశాలలలోని విద్యార్థుల కు యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గీసుగొండ మండలంలోని టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మేరకుల సంఘాల నాయకులు రామగిరి అశోక్, సోము రమేష్,రాయబారపు వేణు,శ్రీను,సతీష్,శివరాం,అశోక్,రాయబారపు మల్లికార్జున్, కొత్తూరి సాంబయ్య,రాయబారపు శ్రీనివాస్,కొత్తూరి సుధీర్,వేణు రాయబారపు, రమేష్ సోము,తల్లా వెంకటేశ్వర్లు,రామగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, టై, బెల్ట్ పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు మామిడాల వేదవ్యాస్ మిత్ర బందం ఆధ్వర్యంలో పాఠశాలలోని 325 మంది విద్యార్థులకు టై, బెల్టులు, పదవ తరగతి విద్యార్థులకు షూస్‌లను సభ్యులు శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మామిడాల రాజేంద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మామిడాల వేదవ్యాస్ మిత్ర బృందం సాయసహకారాలు అందించడం అభినందించే విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర బందం సభ్యులు మామిడాల నితిన్ వ్యాస్, శ్రీ హర్ష, నరేష్, రతన్ బాబు, బాలాజీ, లక్ష్మీ, సూర్యకిరణ్, పవన్ కుమార్, ఆసిఫ్, రహమత్, మురళీకష్ణ రెడ్డి, సుభాష్, పవన్, కళ్యాణ్, వినయ్ కుమార్, వంశీకష్ణ, నాగరాజు, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్, దీప్తి, కిరణ్, లక్ష్మీ, స్వాతి, శివకుమార్, శ్రీమన్, నారాయణ మూర్తి, పాఠశాల అధ్యాపక బృందం శ్రీనివాసరావు, నరసింహారావు, నరసయ్య, బాలు, వీరస్వామి, జ్యోతి కుమారి, ప్రవీణ, రాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను రక్షించాలని అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-ఆత్మకూర్

### కబ్జాకు గురైన భూములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దేవాలయ భూములు,ప్రభుత్వ భూములు దర్జాగా భూకబ్జాలు చేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదని గ్రామస్తులు అదనపు కలెక్టర్‌ను నిలదీశారు. శనివారం ఆత్మకూరు మండలం కటాక్షపురం గ్రామస్తులు అతి పురాతనమైన త్రికూటలయ దేవాలయ భూములను కబ్జా చేసారని అదనపు కలెక్టర్ సంధ్యారాణి దష్టికి తీసుకెళ్లారు. మీరు పరిశీలించి దేవాలయం చుట్టూ ఉన్న స్థలంతో పాటు దేవాల యంకు అనుబంధంగా ఉన్న పది ఎకరాల భూమిని రక్షించాలని అదనపు కలెక్టర్‌ను గ్రామస్తులు కోరారు.అధికారులు భూ కబ్జాదారులతో కుమ్మకై ప్రభుత్వ భూములు, లావన్ పట్టాలను సైతం పట్టాలు చేశారని వాటిని రద్దుచేసి నిరుపేదలకు అందేలా చూడాలని అదనపు కలెక్టర్‌ను గ్రామస్తులు కోరారు. దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని భావితరాలకు దేవాలయాలను వాటి ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే అదనపు కలెక్టర్ స్పందించి త్రికూట శివాలయంలో పూజలు చేసి చుట్టూ భూములను పరిశీలించారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కబ్జాకు గురైన భూములను రక్షిస్తామని భరోసా ఇచ్చారు.

## ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సామల

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం (ఎడ్యుకేషనల్ విభాగం) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన డాక్టర్ సామల శిధర్ రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు శనివారం తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, గౌరవ అధ్యక్షుడు, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ల చేతుల మీదుగా శిధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు గంధం రాములు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శిధర్ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి పదవి అప్పగించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఓయూ జెఏసి చైర్మన్ డాక్టర్ బానోతు సంజీవ్ నాయక్, ఎంజికె గ్రూప్ చైర్మన్ డాక్టర్ రవీందర్ నాయక్, టి ఎస్ జి ఓ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలు









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలని మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సాంప్రదాయమని వికాస్ మాస్టర్ జీ స్కూల్ ప్రిన్సిపాల్ రాగి వాణి అన్నారు. హనుమకొండ రెడ్డికాలనీలోని మాస్టర్‌జీ వికాస్ హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో,బోనాలతో తరలివచ్చి తెలంగాణ బోనాల పండుగను అత్యంత అద్భుతంగా కళ్ళకు కట్టినట్లుగానిర్వహించారు. పోతురాజుల వేషధారణ, వారి విన్యాసాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణది దేశంలోనే భిన్నమైన సంస్కృతి అని ఇక్కడ అన్ని వర్గాలకు పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని పండుగలను వైభవంగా నిర్వహించుకుంటారన్నారు. ముఖ్యంగా గ్రామ దేవతలకు తెలంగాణ లో ఉన్నప్రాధాన్యం అధికంఅని, మనసంస్కృతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడానికి వారు దానిని కొనసాగించడానికి తోడ్పడే విధంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌జీ విద్యా సంస్థల కోఆర్డినేటర్ విజెవి కే.భరత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి, ఏవో కక్కెర్ల నాగరాజు, భోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్ గురుకుల్‌లో బోనం ఎత్తిన విద్యార్థులు

హనుమకొండ : బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ పాఠశాలలో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడంలో జరిగే బోనాల పండగ విశిష్టతను విద్యార్థులకు తెలియ చేయడానికి పాఠశాలలో ఈ బోనాల పండుగను నిర్వహిస్తారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజువేషంలో వచ్చి ఆహు తు లను ఆ కట్టుకున్నారు. వర్షాకాలం లోవచ్చే క్రిమికీటకాల నుం డి రోగాల బారిన పడకుం డా కాపాడమని బోనాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ దా ని విశిష్టతను తెలుగు ఉపాధ్యాయుడు మధు విద్యార్థులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు అనూష, గీత, శ్రావణి, కవిత, స్వప్న, నవ్యస్ఫూర్తి, రజినీ, కౌర్, రాధిక,పద్మ, రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం సోమరత్నం, విద్యార్థులను, ఉపాధ్యాయురాల్లను అభినందించారు.

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల వేడుకలు

కాజీపేట : పట్టణం డీజిల్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ప్రిన్సిపల్ శిరీష ఆధ్వర్యంలో శనివారం పోచమ్మ బోనాల వేడుకలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో బోనాలు తయారుచేసి పోచమ్మ తల్లి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ తెలం గాణ సాంప్రదాయ పండుగ పోచమ్మ బోనాలను కులమత తారతమ్యం లేకుండా పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షరీఫ్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, కళ్యాణ్ రామ్, ఏవో సురేందర్, రాజేందర్‌రెడ్డి, సాజిత్, రఘువీర్, భవాని, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరికి డ్రై రేషన్ బియ్యం ఇవ్వాలి

### హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి




నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి డ్రై రేషన్ బియ్యం ఇవ్వాలని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హనుమకొండ కార్యదర్శి బి.శ్రీనివాసులు హనుమకొండ జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ నిస్సహాయ స్తితిలో ఉన్న మహిళలకు, ట్రాన్స్ జెండర్‌లకు, అర్హత గల ప్రతి ఒక్కరికి డ్రై-రేషన్ (06 కిలోల బియ్యం) ఇప్పించాలని తెలిపారు. డ్రై-రేషన్ ఇప్పించడంలో స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, కార్యదర్శి దష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సీనియర్ సివిల్ న్యాయమూర్తి సి హెచ్ఏయన్.మూర్తి, ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్, డీపీఎంలు స్వప్న మాధురి హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల నుండి పర్కాల మండలాలకు చెందిన రుద్రమదేవి మహిళా మండలి, మారి, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను బతికిద్దాం



### వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను బొందపెడదాం

### సీఎం కేసీఆర్ నెరవేరని హామీలను ప్రజల ముందు ఎండగడదాం

### కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని బతికిద్దామని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ 9వ డివిజన్‌లో పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ బూత్ కమిటీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను, ప్రతి వ్యూహాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ యూటర్న్ తీసుకోవడంతో తెలంగాణలో పెరిగిన బలిదానాలకు చలించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రకటనకు అనుకూలంగా మూజువాణి ఓటుతో తెలంగాణ బిల్లు పాస్ చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. నాడు తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని మాట తప్పిన సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాటం చెప్తారని అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరిచి పేదల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రము ఏర్పడితే మన నీళ్ళు, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయని ఆశపడితే ఆ ఆశ ఆడిఆశ అయ్యిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టింది.మానిఫెస్టోలో పెట్టిన అంశాలను పక్కకు పెట్టి రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి కాలం గడుపుతుందన్నారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దారిద్ర్య రేఖువకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నామన్నారు. తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు.టిఆర్ఎస్, బిజెపి పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, దాడులను, ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న విషయాలను ప్రజలగు మనిస్తున్నారని ఈ రెండు పార్టీలను రాబోయే ఎన్నికల్లో చరమగీతం పాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు రాష్ట్ర కార్యదర్శి పులిరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగం, ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మాదిగల విశ్వరూపం' విజయవంతం చేయండి

### ఎంఎస్‌పీ జిల్లా ఇంఛార్జి అంబాలా చంద్రమౌళి మాదిగ

నవతెలంగాణ-హనుమకొండ



ఎస్సీల వర్గీకరణ చెయ్యని అధికార పార్టీకి వర్గీకరణ పైన మాట్లాడని ప్రతిపక్షాల మొండి వైఖరికి నిరసనగా ఆగుష్టు రెండవ వారంలో జరుగు మాదిగల విశ్వరూపం మహా సభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంఛార్జి ఆంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. నక్కలగుట్టలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మెస్పి , ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబాల చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుని పార్లమెంట్లో బిల్లు చట్టబద్ధత సాధించుకునే దగ్గరఉందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి మాదిగ బిడ్డ పార్టీలకు అతీతంగా ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు , అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్న వర్గీకరణ బిల్ పార్లమెంట్లో ప్రవేశ పెట్టకుండా మాదిగలను మోసగిస్తున్నదని అన్నారు. ఈ నెల 8న వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన మోడీ గార్ని కలిసి వర్గీకరణ చెయ్యాలని కోరిన మంద కష్ణ మాదిగకి వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆగష్టు రెండవ వారంలో మాదిగల విశ్వరూపం వర్గీకరణ చెయ్యకుండా జాప్యం చేస్తున్న అధికార బీజేపీ పార్టీకి మరియు వర్గీకరణ పైన మాట్లాడని ప్రతిపక్ష పార్టీలకు చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ ,శనిగారపు రవీందర్ మాదిగ,జిల్లెల మురళి మాదిగ,దామేరా మండల కన్వీనర్ , రాజారావు కిరణ్ మాదిగ,పాడిషెట్టి ప్రతాప్ ధర్మసాగర్ మండల ఇంఛార్జి ,కొట్టే కళ్యాణ్ మాదిగ, ధర్మసాగర్ మండల కో కన్వీనర్ , చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్తీశ్వర దేవాలయంలో శని త్రయోదశి పూజలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తీశ్వర దేవా లయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శని త్రయోదశి పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్థానా లాచరించి దేవాలయంలో ప్రత్యేక పూజలు శని త్రయోదశి పూ జలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవ స్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## జ్యోతి అగ్రీ మాల్‌లో తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని జ్యోతి అగ్రి మాల్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిల్ బుక్స్, స్టాక్ రిజి స్టర్‌తో పాటు క్రయవిక్ర యాల వివరాలు పరిశీలించారు. రైతులకు మందుల విక్ర యాలు జరిపినప్పుడు దానికి సంబంధించిన బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలని ముఖ్యంగా నాణ్యమైన విత్తనాలు అ మ్మాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మ రాదని, నాణ్యతలేని విత్తనాల అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎరువుల దుకాణం డీలర్ కట్కం ఆశోక్ ఉన్నారు.

## సర్వే నంబర్ 473లో భూమి కబ్జా

### గతంలో పాత్రికేయులకు కేటాయింపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని 473 సర్వే నెంబర్‌లో గల భూమి కబ్జాకు గురైంది. గత ఉమ్మడి రాష్ట్రంలో పాత్రికేయులుగా పని చేసిన మండలంలోని పలువురు పాత్రికేయులకు అప్పటి అధికారులు ఇదే సర్వే నంబర్‌లో గల కొంత భూమిని కేటాయించారు. ఇంతకాలం భూమి తమదేనంటూ పాత్రికేయులు ధీమాగా ఉన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ద్వారా భూ ములను క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించడంతో తమ భూములను క్రమబద్ధీ కరించుకోవాలని వెళ్లిన పాత్రికేయులకు అసలు విషయం బయటపడింది. దీంతో పాత్రికేయులు పూర్తి విషయం తెలుసుకోవడానికి ప్రయత్నించగా గతంలో పాత్రికేయులకు కేటాయించిన భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి క్రయ విక్రయాలు జరుపు తున్నాడని తెలుసుకున్న పాత్రికేయులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేవిధంగా అహర్నిశలు శ్రమించే పాత్రికేయులను గుర్తించి గతంలో కొంతమంది పాత్రి కేయులకు 473 సర్వే నెంబర్ లో గల భూమిని కేటాయించారు.

ఓ భూ అక్రమార్కుడు ఎవరికి తెలవకుండా ప్రభుత్వ భూములను కబ్జా చేసి విక్రయిం చుకోవడం పరిపాటిగా మారిందని ప్రజల్లో ఆరోపణలు ఉన్నాయి. పాత్రికే యులకు కేటాయించిన భూమిని సదరు భూ అక్రమార్కుడు పాత్రికేయుల భూమిని సైతం విక్రయించినట్లు సమాచారం. ఈవిషయంపై పాత్రికేయులు స్థానిక తహసిల్దార్‌ను వివరణ కోరగా విచారణ చేపడుతామని వివరించారు.

## ఆర్ఎంపీలపై జూనియర్ డాక్టర్ల వైఖరి దుర్మార్గపు చర్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యులకు పారా మెడికల్ శిక్షణ తరగతులు పున:ప్రారంభించి సర్టిఫికెట్స్ అందజేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని జూనియర్ డాక్టర్లు వ్యతిరేకించడం సరికాదని, ఇది దుర్మార్గపు చర్యని దీన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లుగా తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, సహాయకార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్‌లు ఆరోపి ంచారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పల్లెల్లో నిరుపేద ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను మొదటిసారిగా స్వర్గీయ వైఎస్ఆర్ గుర్తించి పారా మెడికల్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లుగా తెలిపారు. దురదృష్ట వశాత్తు వైఎస్ఆర్ ప్రమాదంలో మరణించడంతో శిక్షణ తరగతులు నిలిచి పోయా య న్నారు. తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు పున:ప్రా రంభించాలని, గ్రామీణ వైద్యుల సంఘాలకు అతీతంగా పోరాటాలు, ప్రభు త్వానికి వినతులు సమర్పించిన ఫలితంగా శిక్షణ తరగతులు పున: ప్రారంభించాలని, ఇటీవల ఆరో గ్య మంత్రి హరీష్‌రావు ప్రకటించిన వెంటనే జూనియర్ డాక్టర్లు వ్యతిరేకించడం దుర్మార్గపు చర్యన్నారు.

ఇప్పటికైనా జూనియర్ డాక్టర్లు గ్రామీణ వైద్యులపై ప్రయోగిస్తున్న కక్షపూ రిత చర్యను విరమించుకోవాలని హెచ్చరించారు. శిక్షణ తరగతులు పున:ప్రారం భిస్తామని ప్రభుత్వం ప్రకటిం చడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు బండి సుధా కర్, చొప్పరి రాజయ్యలు పాల్గొన్నారు.

## తగ్గిన వరద ప్రవాహం

### మేడిగడ్డ బ్యారేజీ 28 గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఎగువన కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరానికి వరద వస్తోంది. దీంతో అధికారులు వారంరోజులుగా 36 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శనివారం కొంతమేరకు వరద ప్రవాహం తగ్గడంతో మేడిగడ్డ బ్యారేజీ 28గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో మేడిగడ్డ బ్యారేజీకి 65590 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 28గేట్లు తెరిచి 59730 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా 10590క్యూసెక్కుల నీటిని అన్నారం బ్యారేజ్‌కు తరలిస్తున్నారు అధికారులు. మేడిగడ్డలో 97.60 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. దీంతో మొత్తం 70వేల 3200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకళను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.

## ముక్తీశ్వర దేవస్థానంలో డీజీ పూజలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని శనివారం తెలంగాణ స్పెషల్ ప్రొటెక్ట్ ఫోర్స్ డీజీ ఉమేష్ శరఫ్ దంపతులు దర్శిం చుకున్నారు. ముందుగా వారిని అర్చకస్వాములు ప్రధాన రాజగోపురం ముందు నుండి మర్యాదపూర్వక స్వాగతం పలికి అనంతరం స్వామివారికి అభిషేకం, అమ్మ వారి ఆలయంలో అర్చన అనంతరం ఆలయ చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, అడప సమ్మయ్యలు స్వామివారి శేష వస్త్రా లతో సన్మానించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మహదేవపూర్ సీఐ కిరణ్ కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శుక్రవారం రాత్రి సమయంలో మన ప్రియతమ నాయకులు మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జగిత్యాల నుండి కరీంనగర్‌కు వస్తుండగా మల్యాల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో అక్కడ ఉన్న కారుని చూసి దిగి వెళ్లి పోలీస్ అధికారులతో మాట్లాడి అధికారులకి సమాచారం ఇచ్చి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారి వివరాలను అడిగి తెలుసుకొని వారికి ఎమ్మెల్యే ప్రత్యేక వాహనం ఏర్పాటుచేసి ఇంటికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

సీజనల్ వ్యాధుల నివారణకి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సీజనల్ వ్యాధుల నివారణ, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లా డుతూ వర్షాకాలం నేపథ్యంలో దోమలు అధికం కావడం వల్ల సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిగ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో యువ తకు, ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య, ఆరోగ్య కమిటీలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం చేయాలని సూచి ంచారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి లీకేజీలు కాకుండా చర్యలు తీసు కోవాలని, మిషన్ భగీరథ నీటిని తనిఖీ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా అవగాహన కల్పించాలని పేర్కొ న్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పక్కా ప్రణాళికతో నిర్వహిం చాలని తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు గల వారికి ఆల్బెండ జోల్ 400 ఎంజి మాత్రలను నులిపురుగుల నివారణకై అందించేందుకు సంబ ంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠ శాలలు, కళాశాలల విద్యార్థులకు మాత్రలు అందించాలని, వైద్య సిబ్బంది అందు బాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఆర్‌డీఓ పురుషోత్తం జిల్లా సంక్షేమ అధికారి శైలజ, డీపీఆర్‌వో వి.శ్రీధర్, డీపీఓ ఆశాలత, ఈఈ ఆర్‌డ బ్ల్యూఎస్. నిర్మల, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమాదేవి, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు సంబ ంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే గండ్ర

### జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బుర్ర రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భూపాలపల్లి జిల్లాలో నిరుద్యోగులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అండగా నిలుస్తున్నాడని, ఇదే క్రమంలో జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేశారని, త్వరలోనే వినియోగంలోకి వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మర మ్మత్తు పనులు కొనసాగుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ తాత్కాలిక భవ నాన్ని పరిశీలించి మాట్లాడారు.. గతంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా జీఎం ఆర్ఎం ట్రస్ట్ ద్వారా చాలామంది నిరుద్యోగ యువతీయువకులకు గ్రూప్–1, గ్రూప్–2, ఎస్సై, కానిస్టేబుల్ తదితర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సుమారు 150 మంది ఉద్యోగాలు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా నిరు ద్యోగ యువతీయువకులకు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి లైసెన్సులు కూడా అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్న జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌత ంరెడ్డి, సింగరేణి ఏరియా జీఎం బళ్ళారి శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుర్ర కుమారస్వామి, పెరుమండ్ల తిరుపతి, కోల రాజమల్లు, దేవర ముత్తు, గమల్ల ప్రేమ్, రక్షిత్ తదితరులు పాల్గొ న్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలం నాగారం క్లస్టర్ పరిధిలో రూర్బన్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. శనివారం రూర్బన్ పథ కంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో 68శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లో ఇస్తున్నారని, గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాలు కల్పిం చేందుకు రూర్బన్ పథకం ప్రవేశ పెట్టిందని తెలిపారు. జిల్లాలో నాగారం క్లస్టర్‌లో 17 గ్రామాల్లో రూర్బన్ పథకం అమలు చేసేందుకు నిర్ణయించి పనులు చేపట్టామన్నారు. రూర్బన్ పథకం కింద వివిధ ఇంజనీరింగ్ వర్కింగ్ ఏజెన్సీల ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై శాఖల వారీగా కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ కింద గ్రామాల్లో రూ.24.9 లక్షల తో 24 పనులు చేప ట్టామని, ఇప్పటి వరకు మొత్తం 10.27లక్షలు వరకు చెల్లింపులు చేశామని, ఇతర పనులు త్వరగా పూర్తి చేయాలని, సమాంతరంగా బిల్లు జనరేట్ చేయాలని కల ెక్టర్ ఆదేశించారు. టిఎస్ ఈడిఐడిసి వరంగల్ డివిజన్ కింద చేపట్టిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 127.5 లక్షలకు గాను దాదాపు రూ.39.91 లక్షలు ఖర్చు జరిగిందని, మిగిలిన పనులు పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. టిఎస్ ఎంఐడిసి కింద చేపట్టిన రూ.32 లక్షల పనులలో 23.71 లక్షల పని పూర్త యిందని, ఈ పనులకు చెందిన బిల్లును వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచి ంచారు. గ్రామీణ నీటి సరఫరా కింద రూ.39 లక్షలతో చేపట్టిన 14 పనులలో ఇప్పటికే రూ.14.27 లక్షల చెల్లింపులు జరిపామని, మిగిలిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పనుల్లో వేగం పెంచి పూర్తిస్థాయిలో రూర్బన్ పథకం కింద చేపట్టిన పనులు పూర్తి చేయాలని, రూర్బన్ పథకం కింద చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎంబి రికార్డులు నమోదు చేసి, బిల్లు చెల్లిం పులు జరగాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్‌డీఎ పీడీ పురుషోత్తం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, భూపాలపల్లి ఎంపీడీవో అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ.. అటవీశాఖ అధికారుల గోల



నవతెలంగాణ-మహాముత్తారం

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అటవీ గ్రామాలలో గిరిజనులు, గిరిజనేతరులతో ఫారెస్ట్ అధికారులు పోలీసుల అండతో జులుం చలాయిస్తున్న ఘటన మహాముత్తారం మండలం పెగడపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెగడపల్లి రేంజ్ పరిధిలో ఉన్న అటవీ భూములు కొంతమంది గిరిజనులు గత 35 సంవత్సరాల నుండి సాగులో ఉండగా వారికి కెసిఆర్ ప్రభుత్వం పోడుహక్కు, శాశ్వత పత్రాలు ఇవ్వడంతో, పక్కన గిరిజ నేతరులు గత 25 సంవత్సరాల నుండి సాగులో ఉండగా వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో వారి భూముల్లో ఫారెస్టోళ్ల కన్ను పడింది. కొంతమంది అధికారులు సర్వే చేసి పైఅధికారులకు పంపించగా వారి ఆదేశాల మేరకు 22 హెక్టార్ల భూముల్లో మొక్కలు నాటాలని ఆదేశాలు జారీ చేశారు. ఆఆదేశాల మేరకే ఈ భూముల్లో ఎలాగైనా ట్రెంచ్ తీసి మొక్కలు నాటాలని ఏప్రిల్ నెలలో ట్రెంచ్ కోసం అధికారులు ముగ్గులువేసి ప్రొక్లైన్లతో పనులు ప్రారంభిస్తుండగా విష యం తెలుసుకున్న గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్నారు. మా గ్రామంలో ఉన్నటువంటి పోడు మొత్తం 100 ఎకరాలు మాత్రమే ఉంటుందని, మేము ఎక్కడ పోడు చేస్తే మీరు అక్కడ జామాయిల్ తోటలు పెట్టిస్తున్నారని ఇప్పటికే గ్రామం చుట్టూ జామాయిల్ ఐదు ప్లాంటేషన్లు ఉండడంతో పోడు చేయని పరిస్థితి పెగడపల్లిలో ఏర్పడిందని గ్రామస్తులు అన్నారు. కొంత మేరకు గ్రామస్తులకు, అధికారులకు వాగ్వివాదం జరగగా మీరు ట్రెంచ్ తీస్తే ఎలాగైనా అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించడంతో, మీకు 20 రోజులు సమయం ఇస్తున్నాము ఈలోగా పైఅధికారులతో మాకు ఫోన్ చేస్తే మీ భూముల జోలికి రామని బోర్ల గూడెం డిఆర్‌ఓ అన్నారు. పెగడపల్లి రేంజ్ ఎఫ్ఆర్‌ఓ జాడి స్వాతి ఆధ్వర్యంలో పోలీసుల బలగంతో మళ్లీ ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ కోసం ప్రయత్నించగా గ్రామస్తులు మళ్లీ అడ్డుకున్నారు. మా భూముల్లో ట్రెం చ్‌లు తీసేది లేదని అనగానే, గ్రామస్తులు కొంతమందితో పెగడపల్లి రేంజ్ ఆఫీసులో జాడి స్వాతి సమావేశం ఏర్పాటు చేసి మీకు 20 రోజులు మాత్రమే సమయం ఇచ్చామని ముడు నెలలు అయ్యేదాకా మీనుండి సమాధానం రాకపో వడంతో పైఅధికారుల ఒత్తిడితో మళ్ళీ ప్రారంభించామన్నారు. గ్రామస్తులు మాత్రం ఎన్నికల వేళ మీరు మా భూముల్లో ట్రెంచ్‌లు తీయడం సమంజసం కాదని , ఆభూములు గిరిజనులు, గిరిజనేతరులేనని వారు కూడా గత 25 సంవ త్సరాల నుండి సాగులో ఉన్నారని వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో వారు కూడా రైతులేనని దానిని మీరు గుర్తించాలని గ్రామస్తులు అన్నారు. మాకు వారం రోజులు సమయం ఇవ్వండి ఈ లోగా ప్రజా ప్రతినిధులతో, పైఅధి కారులతో మాట్లాడి మాసమస్యను పరిష్కారం చేసుకుంటామని అధికారులకు గ్రామస్తులు అన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.10.30 లక్షలతో అభివృద్ధి పనులు

### సీసీ రోడ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణాలను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలో శని వారం ఎంపీపీ నిధుల నుండి రూ.పది లక్షల 30 వేల రూపాయల వ్యయంతో సీసీ రహదారి, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పూజా కార్యక్రమం నిర్వ హించి ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఈసందర్భంగా అన్నారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, పథ్వీరాజ్, ఉట్ల గోవిందరావుపేట మీడియా కోఆర్డినేటర్, పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి, మండల ఉపాధ్యక్షులు వర్ధన్ చందర్ రాజు, సీనియర్ నాయకులు ఎస్.రాజన్ననాయక్, ధరావత్ పున్నం, కె.సమ్మిరెడ్డి కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్, సామ వెంకటరెడ్డి, ఆర్.రాజులు, కే.రమేష్, తదితరులు పాల్గొన్నారు .

## జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌లకు పంచాయతీ కార్మికులు శనివారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ తాము ఎదు ర్కొంటున్న సమస్యలు, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరి ష్కారం దిశగా కృషి చేయాలని సర్వసభ్య సమావేశం సాక్షిగా కోరుతున్నామని అన్నారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌లు జిపి కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తా మని హామీ ఇచ్చారు.

చర్చల ద్వారా త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని 18 పంచాయతీల జిపి కార్మికులు పాల్గొన్నారు.

## బొగ్గు లారీ ఢీకొని ఒకరి మృతి



నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ శివారు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రధాన రహదారిపై శనివారం ద్విచక్ర వాహనాన్ని బొగ్గు లారీ ఢీకొట్టడంతో మోలుగోజు సత్యం టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధి వీరయ్యపల్లి గ్రామా నికి చెందిన మొగులోజు సత్యం (35) కేటిపిపిలో డిఏవి స్కూల్ బస్ క్లీనర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మిగతా సమయంలో కార్పెంటర్ పనులు చేస్తూ జీవ నం కొనసాగిస్తున్నాడు. పాఠశాల బస్ క్లీనర్ పని ముగించుకుని తిరిగి కార్పెంటర్ పనికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈక్రమంలో జెన్కో మూలములుపు వద్దకు రాగానే రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్న దృష్ట్యా ట్రాఫిక్ ఎక్కువ ఉండ టంతో గమనించిన సత్యం బైక్ ఇండికేటర్ వేసి రోడ్డు పక్కనే వేచి వున్నాడు. కాగా భూపాలపల్లి నుండి చెల్పూర్ వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ సత్యం ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం సహా సత్యంను కొద్దిదూరం లారీ ఇడ్చుకెళ్లగా ద్విచక్ర వాహనం, సత్యం తల నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న గణ పురం ఎస్సై అభినవ్ ప్రమాద స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలం వద్ద సత్యం భార్య తల్లి రోదనలు మిన్నంటడం అందరిని కలిచివేశాయి.

## కోతుల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఇంట్లో పనిచేస్తుండగా ఒక్క సారిగా కోతులమంద వేరువేరుగా ఇద్దరిని గాయపరిచిన సంఘటన లక్ష్మారె డ్డిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చీకట్ల సుగుణ (45) ఇంట్లో ఉదయాన్నే పనులు చేస్తు ండగా ఒక్కసారిగా కోతులు ఆమెపై పడి రెండు చోట్ల గాయ పరిచాయి. ఇదే క్రమంలో చర్లపల్లి నీలమ్మ (50) తన ఇంట్లో పనులు చేస్తుండగా కోతి కరిచింది. గ్రామంలో కోతులు మందలుమందలుగా తిరుగుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇంట్లో సామాగ్రిని కూడా ఆగమాగం చేస్తు న్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమను కోతుల దాడి నుండి రక్షించాలని గ్రామ స్తులు వేడుకుంటున్నారు.

## ఇంట్లో చోరీ

### రూ.లక్ష ఎత్తుకెళ్లిన దుండగులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన బయ్యగాని కోమల ఇంట్లో శుక్రవారం మధ్యా హ్నం చోరీ జరిగింది. దాదాపు లక్ష రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. బాధితురాలు కోమల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి తమ ఇంట్లో మార్బుల్ బండ పరిపిస్తుండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి బండ పరుసు న్నారన్నారు. ఈక్రమంలో తమ కొడుకు పిలువగా వాళ్ళ ఇంటికి వెళ్ళానన్నారు. శనివారం ఒక వ్యక్తి డబ్బులకు రాగా ఆడబ్బులు ఆయనకు ఇచ్చే క్రమంలో బీరువా చూడగా బీరువా తాళం తీసి ఉందన్నారు. అందులో డబ్బులు లేవన్నారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు బోరుమన్నారు.

## విద్యుదాఘాతానికి దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రూ.60వేల విలువగల దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్ల పంట పొలాల్లోని ట్రాన్స్ పార్మర్ వద్ద శని వారం చోటుచేసుకుంది. ఎద్దు యజమాని పార్వతి రాజమల్లు పూర్తి కథనం ప్రకారం ఎద్దును ఉదయాన్నే మేతకు వదిలినట్లుగా, ఎద్దు మేస్తూ ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో అక్కడికక్కడే చనిపోయినట్లుగా కన్నీరు మున్నీరయ్యాడు. అసలే ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు జోరందుకున్న నేప థ్యంలో తనకు ఎద్దు చనిపోయి కుడి భుజం ఇరిగినంత పనైపోయిందని, ప్రభు త్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించాడు.

## ఓసీ త్రీలో రక్షణ చర్యలు తనిఖీ



నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసిత్రీ ప్రాజెక్టులో జరుగుతున్న రక్షణ పద్ధతులను ఆకస్మికంగా రామ గుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సాంబయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓసిత్రీ లో అవలంభిస్తున్న రక్షణ పద్ధతులను తనిఖీ చేసి రక్షణ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్షణతో ఉత్పత్తి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీఎల్ ప్రసాద్. కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ మేనేజర్ భాను ప్రసాద్, ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్. సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి. అడిషనల్ మేనేజర్ సిద్ధిరాములు. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్‌లు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రాధమ్మ



నవతెలంగాణ-కాటారం

విదేశీ పర్యటన ముగించుకొని కాటారంకు వచ్చిన సర్పంచ్ తోట రాధమ్మ శనివారం బాధ్యతలు స్వీక రించారు. గత నెలరోజుల క్రితం కాటారం గ్రామ సర్పంచ్ తోట రాధమ్మ విదేశీ పర్యటనకు వెళ్లారు. కాగా ఇంచార్జ్ సర్పంచ్‌గా ఉప సర్పం ంచ్ నాయిని శ్రీనివాస్ సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు. విదేశీ నుంచి వచ్చిన సర్పంచ్‌కి గ్రామ ప్రజలు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాటారం హమాలీ సంఘం కార్మికులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాధమ్మను శాలువాతో సత్కరించారు. అనంతరం కాటారం ఎంపీ టీసీలు తోట జనార్ధన్, కాటారం ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, వీరితో పాటు వార్డు సభ్యులు సర్పంచ్ రాధమ్మను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వార్డ్ నెంబర్ల ఫోరం అధ్యక్షులు బుర్ర లక్ష్మయ్యగౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్, వార్డుసభ్యులు గంట శ్రావణ్, కొట్టే శ్రీహరి, బొడ్డు అశోక్, బీఆర్ఎస్ నాయకులు బొడ్డు రాజబాబు, వీరితోపాటు వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-ములుగు

నూతన ములుగు జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా లోకల్ బాడీగా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇలా త్రిపాఠి పదోన్నతి పొంది తిరిగి ములుగు జిల్లా కలెక్టర్ నియమితులయ్యారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణ ఆదిత్య బాధితులు అప్పగించిన అనంతరం నుంచి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఐటిడిపిఓ అంకిత్, అదనపు కలెక్టర్ వైవి గణేష్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏటునాగారం ఎస్పి సంకీర్త్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్డీవో రమాదేవి, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రైస్ మిల్లు తనిఖీ చేసిన కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని రేగడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర రైస్ మిల్, మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ రైస్ మిల్లును జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులకు పలు సూచనలు చేశారు. 2022-23 రబీకి సంబంధించి దిగుమతి అయిన ప్యాడి వివరాలు పరిశీలించారు. వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రబీ, ఖరీఫ్ సీజన్లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి పెట్టాల్సిన బియ్యాన్ని వెంటనే పెట్టాలని లేనియెడల సంబంధిత రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లై సంధ్యారాణి, డి.టి పౌరసరఫరాల శాఖ శ్రీనివాస్, తహసిల్దార్ డి.స్వప్న, అనిల్ కుమార్, బెల్దీ వెంకన్న, సతీష్ రైస్ మిల్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## స్థానికంగా ఉండని వార్డెన్ల పై... చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో చాలా మంది వార్డెన్లు స్థానికంగా ఉండకుండా వరంగల్, ఖమ్మం పట్టణాలా నుండి వస్తూ పోతున్నారని, అలాంటి వారి వారిపై చర్య తీసుకుని తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పట్ల మధు, కేలోత్ సాయి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వార్డెన్ల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల పైన పర్యవేక్షణ కరువైందన్నారు. అలాగే జిల్లాలో చాలా మంది వార్డెన్లు సమయ పాలన పాటించకుండా2 రోజుల ఒకసారి వచ్చిపోతున్నారన్నారు. చాలా మంది వార్డెన్లు సంవత్సరాల తరబడి అదే హాస్టల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో కొంత మంది వార్డెన్లకు 2 హాస్టల్లు అప్పగిస్తూ అధికారులు నిబంధనలు అతిక్రమిస్తున్నారన్నారు. గిరిజన శాఖలోని హాస్టల్లలో అక్రమంగా డిప్యూటెషన్లు ఇస్తూ అధికారులు కొమ్ముకాస్తున్నారన్నారు. సమయపాలన పాటించని వార్డెన్ల పైన తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి, ప్రవీణ్, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ పీ. సరస్వతి అన్నారు. శనివారం ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ఆమె పరిశీలించారు. వ్యాపారస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాకాలం వ్యాధుల కాలమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అపరిశుభ్ర వాతావరణంతో వ్యాధులు ప్రబలుతాయని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులకు దూరం ఉండవచ్చు అన్నారు. మార్కెట్ నిర్వహిస్తున్న వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మూడో వార్డులోని పైపులైన్ మరమ్మత్తు పనులు పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, నాయకులు రవి, వార్డ్ ఆఫీసర్ కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

### టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై జూలై 17 స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి కోరారు. శనివారం టీఎస్ యుటిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో గురుకులాలను సందర్శించి ప్రచారం నిర్వహించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ అన్ని రకాల గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 17న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని రకాల గురుకులాల సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ఏకరూప పరిపాలనా అమలు చేయాలని, గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను, డిప్యూటీ వార్డెన్‌లను నియమించి నైట్ డ్యూటీ నుండి మినహాయించాలని కోరారు. అన్ని గురుకాలలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, రెసిడెన్షియల్ మోడ్‌లో పని చేస్తున్నందున అందరికీ పారిటీ స్కేల్స్ అమలు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలలను అద్దె భవనాల్లో కాకుండా శాశ్వత భవనాలు నిర్మించి, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు హరినాయక్, మండల అధ్యక్షులు జి.సంజీవ, ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎమ్.కుమార్,రాంజీ, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ సంస్కృతిని కఠినంగా అణచివేయాలి

### మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎం.సరిత

నవతెలంగాణ-తొర్రూరు

ర్యాగింగ్ విష సంస్కృతిని కఠినంగా అణచివేయాల్సిన అవసరం ఉందని, ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎం.సరిత అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సరిత మాట్లాడుతూ కళాశాలలో తమ తమ కళాశాల ఆవరణలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.లాలు, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ కె.ప్రవీణ్ రాజు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.వెంకన్న, ఎస్సై సతీ ష్, బార్ జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్, ఎన్సిసి ఇన్చార్జి నారాయణ, న్యాయవాదులు లింగాల శ్రీనివాస్, రామకృష్ణ, అశోక్, నాగరాజు, కపావతి, వెంకట్, విజయ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి


### కార్మిక గర్జనకు తరలిరావాలి - ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండలంలోని చిన్నవంగర కేజీబీవీ పాఠశాల ఎదుట కార్మిక గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో సుమారు 600 మంది బోధనేతల సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. వారికి కనీస వేతనాలు అందక పెరిగిన నిత్యవసర ధరలతో సతమతమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీలో బోధనేతర సిబ్బంది సమస్యలపై సర్వే నిర్వహించి, కరపత్రం విడుదల చేసామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, మహేశ్వరి, నాగవాణి, లక్ష్మి, వెంకటమ్మ, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికులకు బిల్లులు చెల్లించండి



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న వంట కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న వంట కార్మికులతో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి వినతిపత్రాలు అందించారు. ఈసందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు బకాయిలతో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు సహకారం అందించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఒక వేళ తొలగించాలని అనుకుంటే ఇప్పటి వరకు రావలసిన ప్రతీ పైసా వేతనాలతో సహ అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, మండల అధ్యక్షులు ఫర్వీన్, కార్యదర్శి రమణ, ఉమాదేవిలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నవతెలంగాణ-ములుగు

ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్‌లతో కలిసి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ కేసుల నుంచి తప్పించుకోకుండా వారికి చట్టం పరిధిలో తగిన శిక్షపడేలా చూడాలన్నారు.జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ కింద 11 కేసులు ఉన్నాయని, పెండింగ్ ట్రయల్ కేసులు కింద 66 కేసులు ఉన్నాయని అన్నారు. మళ్లీ నిర్వహించే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నాటికి కేసుల దర్యాప్తులో పురోగతి ఉండాలన్నారు. అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధితులకు సరైన రీతిలో సమగ్రంగా అన్ని అంశాలతో ఫిర్యాదు చేసేల కమిటీ సభ్యులు సహకారం అందించాలని సూచించారు. బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రజలు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిబంధనల మేరకు పరిహారం సకాలంలో అందించాలని, కేసుల పురోగతి ప్రకారం పరిహారం అందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పోలీస్ వారి ఛార్జ్ షీట్ ప్రకారం పెండింగ్ లేకుండా వెంట వెంటనే పరిశీలన చేసి క్లియర్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో తదుపరి కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూడాలని, తదుపరి కమిటీ సమావేశానికి ప్రస్తుతం ఉన్న పెండింగ్ కేసులను క్లియర్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పి సంకీర్తన్,ములుగు డిఎస్పి ఎన్ రవీందర్, ఇంచార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ తుల రవి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు నక్క బిక్షపతి, జన్ను రవి, చుంచు రవి, రాసమల్ల సుకుమార్,మహేష్ నాయక్ తాహసిల్దారులుసంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ చెల్లించేదాకా పోరాడుతాం

### సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి



నవతెలంగాణ-వెంకటాపురం

గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న తునికాకు బోనస్ సొమ్మును చెల్లించేదాకా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పోరాడుతామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు.శనివారం తునికాకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అటవీశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, భద్రాచలం నియోజకవర్గం కో-కన్వీనర్ కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు మాట్లాడారు.ఎనిమిదేళ్లగా పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ కోసం సీపీఎం పార్టీ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక దశల వారి పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి తునికాకు కార్మికులకు 200 కోట్ల రూపాయల బోనస్ను విడుదల చేయించిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు రెండో పంటగా తునికాకును ఆదివాసులు ఎంచుకుంటారని అన్నారు.ఒక్కొక్క ఆదివాసి పేద కుటుంబాలకు వేలాది రూపాయలు పెండింగ్లో ఉండటం పేదల పట్ల పాలకవర్గాల వైఖరి స్పష్టం చేస్తుందని పేర్కొన్నారు. తునికాకు సేకరణ ప్రోత్సహించవలసిన ప్రభుత్వం తునికాకు కార్మికులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మండలంలో సుమారు మూడు వేల మంది తునికాకు కార్మికులకు మూడు కోట్ల రూపాయలు పెండింగు బోనస్ డబ్బులు రావాల్సి ఉందని అన్నారు. అనంతరం రేంజర్ చంద్రమౌళికి మెమోరండం అందజేశారు. తునికాకు బోనస్ పై స్పష్టమైన హామీ ఇవ్వాలని పార్టీ నాయకులు పట్టు పట్టడంతో జిల్లా అటవీ శాఖ అధికారితో మాట్లాడించి వచ్చే పది రోజులలో తునికాకు కార్మికుల బ్యాంకు ఖాతాలోకి నగదు వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శీను, మండలం కమిటీ సభ్యులు గుండమల్ల ప్రసాదు, పరికిక రాంబాబు, కట్ల నరసింహాచారి, తోట నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు, తడబాటు సమాధానాలతో సాగిన సర్వసభ్య సమావేశం




నవతెలంగాణ-గోవిందరావుపేట

పలువురు ప్రజాప్రతినిధుల ప్రశ్నోత్తరాలు పలు శాఖల అధికారుల తడబాటు సమాధానాలతో సర్వసభ్య సమావేశం శనివారం సజావుగా ముగిసింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కొనసాగింది. మండల వ్యవసాయ అధికారి కె. జితేందర్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న క్రమంలో ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ధాన్యం తూర్పార పోసి వ్యవసాయ అధికారులు ఓకే అని టోకెన్ ఇచ్చిన తర్వాత కాంటావేసి లోడ్ చేసి మిల్లుకు పంపితే ఒక్కొక్క క్వింటాకు 20 కిలోల వరకు ఎందుకు తరుగుతీస్తున్నారని దిగుమతి ఆలస్యం అయితే లారీల వెయిటింగ్ చార్జి రైతులు చెల్లించాల్సిన దుస్థితి ఏంటని ప్రశ్నించారు. మిల్లర్ల మితిమీరిన తరుగు విధానంపై చర్యలు చేపట్టాలని కోరారు.మండల విద్యాధికారి గొంది దివాకర్ విద్యాశాఖ పై సమీక్షిస్తున్న క్రమంలో పలువురు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ మండల పరిధిలో ఉండాలి తప్ప జిల్లా కేంద్రంలో ఉండకూడదని జయదేవ్ అనే ఉపాధ్యాయుని వెంటనే రాఘవపట్నం పాఠశాలలో విధుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై డాక్టర్ సుకుమార్ వివరణ ఇస్తున్న క్రమంలో విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నట్టల టాబ్లెట్స్ ఆల్బెండజోల్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని సహకరించడం లేదని అన్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారి దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు. పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ సమీక్ష కొనసాగుతున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా కుక్కల బెడద విపరీతమయిందని,పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఎంపీటీసీ చాపల ఉమాదేవి దృష్టికి తీసుకువచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు డబ్బులురాక ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటిసి చేపల ఉమాదేవి అడుగగా ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని ఒక్కొక్కరికి ఒకటికంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఏపీవో ప్రసూన సమాధానమిచ్చారు. ఈ దశలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డబ్బులు అందరికీ పడుతున్నాయి కానీ వేరువేరు ఎకౌంట్లో పడటం వల్ల కొంత కన్ఫ్యూజన్ నెలకొందని వివరణ ఇచ్చారు. నీటిపారుదల శాఖ తరపున ఏఈ హర్షద్ సమీక్ష కొనసాగిస్తుండగా ఎంపీటీసీలు ఏడుకొండలు ఆలూరి శ్రీనివాసరావు సర్పంచి భూక్యామోహన్లు మాట్లాడుతూ వెయ్యి ఎకరాలకు సరిపడా సాగునీరు వృథా చేసిన పరిస్థితులు ఉన్నాయని చేపల కోసం నీటిని వృథా చేయడం బాధాకరమని ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితుల్లో నారుమడులకు నిలువ నీరు ఉపయోగపడేదన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని సమావేశం అర్థవంతంగా సాగిందని హాజరుకాని పలువురు అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ధారావత్ పూర్ణ, గుండెబోయిన నాగలక్ష్మి లావుడియా రామచందర్, సర్పంచులు రేగురి రవీందర్ రెడ్డి, లావుడియా లక్ష్మి, మంగా ఎలేంద్ర, భూక్య సూక్య, భూక్య మోహన్, సనప సమ్మయ్య డాక్టర్ మధు, డాక్టర్ రాజశేఖర్, సిడిపిఓ మల్లీశ్వరి, ఇరిగేషన్ ఏఈ హర్షద్, ఎంపీఓ సాజిదా బేగం, హార్టికల్చర్ అధికారి కళ్యాణి, ఐటిడిఏ ఏఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ కోసం ధరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోవడం వల్ల యువత పడుతున్న ఇబ్బందులను నివారించేందుకు మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో యువతీ యువకులకు లైసెన్స్‌లు ఇప్పించేందుకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో చేపట్టిన ధరఖాస్తుల స్వీకరణ శనివారం మూడో రోజు కూడా కొనసాగింది. తమ సేవలను నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యమంగా యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు తనను సంప్రదించాలని కొమ్మూరి వ్యక్తిగత కార్యదర్శి దాసరి క్రాంతి (7981111430, 7904899528) కోరారు. ఎస్ఎస్‌సి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, ఒక ఫోటో క్యాంపు కార్యాయలంలో అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు జిల్లెల సిద్దారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, జాయ మల్లేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, అర్షద్ రహమాన్ తది తరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


### సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.మాధవి

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ సూచనలు మేరకుశనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రెవేన్షన్ అఫ్ అంటి ర్యాగింగ్ పై ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి టి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ర్యాగ్గింగ్ పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలనీ, ప్రతి ఒక్క విద్యార్థులు ర్యాగ్గింగ్ చట్టం పైన అవగాహనా కలిగి ఉండాలనీ, ఏదైనా విద్యా సంస్థ లోపల, వెలుపల ర్యాగింగ్ చేయడం నేరం, ఒక విద్యార్థిని అవమానించడం, చికాకు పెట్టడం, భయపెట్టడం, నిర్బంధించడం, ఆ విధంగా జరగడానికి కారణమైన చర్యను ర్యాగింగ్‌గా పరిగణలోకి వస్తుందన్నారు. ర్యాగింగ్ చేసినప్పుడు కళాశాల నుండి తాత్కాలికంగా తొలగించడం, కారగారా శిక్ష విధించడం జరుగుతుందనీ, ర్యాగింగ్‌కు పాల్పడితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా, రెండు కలిపి శిక్ష విధించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, ఏజీపీ బాలుగు చంద్రయ్య, న్యాయవాది ఓ రాజేందర్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన చెరుకు సైదులు ప్రమాదవ శాత్తు తాటి చెట్టు పై నుండి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సైదులు కులవృత్తిలో భాగంగా సాయంత్రం తాటికల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కి మేర వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

**సైదులు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు...**

సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త చెరుకు సైదులు మృతి చెందడం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, జిల్లా నాయకులు సోమ నరసయ్య, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క సారయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

### రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధిని రైతులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ నెల 17 నుంచి వారం రోజులపాటు జిల్లాలోని రైతు వేదిక భవనాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లాలో రైతు వేదికలలో ఈనెల 17వ తేదీ నుంచి వారం రోజులపాటు రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అభివృద్ధి చెందడం కోసం ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ రైతు వేదికలలో నిర్వహిస్తున్న టు వంటి సమావేశానికి ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ప్రతి గ్రామం నుండి రైతులు అందరూ విజయవంతం చేయాలని అన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపిక హర్షణీయం



నవతెలంగాణ-వాజేడు

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎంపిక చేయడం పట్ల వాజేడు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వాజేడు మండల అధ్యక్షులు దాట్ల సీతా రామరాజు(వాసు బాబు) తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికకు కృషి చేసిన జాతీయ రాష్ట్ర స్థాయి నాయకులకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గేకి తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, దంతులూరి విశ్వనాథ ప్రసాదబాబు, కాకర్లపూడి కళ్యాణ్, బీసీ నాయకులు రాణి మేకల రాంబాబు, అనుముల సంజీవరావు, మణి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ పనులు



నవతెలంగాణ-మహబూబాబాద్

భారత సంగ్రామ పోరాట యోధుడు వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి మంత్రిగా పనిచేసిన నూకల రామచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో శనివారం ఉదయం ఈవియంగోడౌన్ ఎదురుగా సర్వేనెంబర్ 371/1 లోని 23 గుంటల స్థలంలో సుమారు 50 లక్షలతో ఏర్పాటు చేయబోతున్న నూకల రామచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూకల రామచంద్రారెడ్డి భారత స్వాతంత్ర్య నాయకుడుగా, తెలంగాణ ఉద్యమ నాయకుడుగా రాజకీయ నాయకుడిగా. శాసనసభ్యుడిగా ఎన్నికై నాలుగుసార్లు కేబినెట్ మంత్రిగా పనిచేశారని ఈ ప్రాంత వాసులుగా కీర్తి ప్రతిష్టలు తెచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించిన విధంగా నూకల రామచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు పనులు వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి,మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మహబూబాబాద్ తహసిల్దార్ ఇమ్మానియేల్, మున్సిపల్ ఇంజనీర్ ఉపేందర్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి ఎన్నికకు నామినేషన్స్ స్వీకరణ



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండల్ సభ్యుల ఎన్నిక కొరకు నామినేషన్ స్వీకరించినట్లు ఎన్నికల అధికారి, ఆర్డీవో కుతాటి రమాదేవి తెలిపారు. జూన్ 27న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం పాలకమండలి సభ్యులు ఎన్నిక కొరకు నామినేషన్ పత్రాలు 2000 రుసుముతో సహా ఆర్డిఓకి 14 మంది సభ్యులు నామినేషన్లను అందించారు. తదుపరి ఈనెల 19న నామినేషన్ పత్రాలు విత్రాలు కొరకు అవకాశం,ఈనెల 21న నామినేషన్ వేసిన సభ్యుల వివరాలు తెలియపరుస్తామని ప్రస్తుత రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. 23న రెడ్‌క్రాస్ సొసైటీ పాలకమండలిని ప్రకటిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంసీ సభ్యులు శ్రీనివాసరావు, ప్రసాదరావు, డిఆర్ఓ రమాదేవి పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయతీ కార్మికులు పది రోజుల నుండి వారి సమస్యలను పరిష్కరించాలని సమ్మెలో భాగంగా శనివారం ఎంపీడీవో ఆఫీసు నుండి 400 మంది కార్మికులు మూడు కిలోమీటర్లు ర్యాలీగా బయలుదేరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వెళ్లి ఎమ్మెల్యే శంకర్ నాయక్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు అప్పి రెడ్డి అశోక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని పది రోజుల నుండి సమ్మె చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ని సిగ్గుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కరోనా కష్టకాలంలో గ్రామపంచాయతీ కార్మికులను ప్రాణదాతలు అని పొగిడిన కెసిఆర్, మోడి గ్రామపంచాయతీ కార్మికులు వారికి వచ్చే జీతం చాలక వారి కుటుంబాలు పస్తులుఉంటుంటే సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం సిఐటియు మండల కన్వీనర్ జయరాజ్, సుధాకర్, వీరన్న, వీరస్వామి, గోపి, మంగీలాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ చిట్ల ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో జెడ్పీపీఎస్ఎస్‌లోని 123 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు శనివారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు , లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ , %రాజు% చైర్మన్ మల్ల శ్రీశైలం , %వీజ% చైర్మన్ స్వామి , గ్రామ శాఖ అధ్యక్షుడు కేమీడి యాదగిరి , ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గువ్వల రవి , జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజు , ఎదునూరి వీరయ్య ఉపాధ్యాయ బందం పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్ల ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కెక్ కట్ చేసి పండ్లు పంపిణీ సంబరాలు జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో నాయకులు మల్లేశం, వెంకటేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 51ని రద్దు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

జీవో నెంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ కార్యదర్శి మిడతపల్లి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి పదవ రోజుకు చేరుకుంది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఏలాంటి చలనం కలగకపోవడం దారుణం అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకన్న, సారక్క, రమేష్, సాంబయ్య, శంకర్, స్వరూప, రమణయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర విఆర్ఓల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు గోలనుకొండ సతీష్ మాతృమూర్తి గోలనుకొండ సోమక్క ఇటీవల మరణించారు. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య నేలపొగులలో గోలనుకొండ సతీష్ శనివారం నివాసాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల చూపుతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



**నవతెలంగాణ-మల్హర్‌రావు**

గ్రామ దేవతల చూపు, ఆశీర్వాదంతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సుభీక్షంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, (బొడ్రాయి) పోచమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, కమిటీ ఆధ్వర్యంలో అంగారంగవైబవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి సునీల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ సభ్యులకు విరాళం అందించారు. కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను సన్మానించారు.

## శ్రీనారాయణ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు



**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో శనివారం బోనాలల పండుగ సందర్భంగా 6,7,8 తరగతుల పిల్లలచే కల్చరల్ చార్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. బోనాలు, తెలంగాణ సంస్కృతి ప్రాముఖ్యత గురించి వారికి వివరించి, మన సంస్కృతిని పాటించాలని, గౌరవించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు నర్సయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలతో తల్లిదండ్రులు కొంత సమయం గడపాలి



**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మహదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్ అధ్యక్షతన పేరెంట్స్, టీచర్స్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీపతిబాబు మాట్లాడుతూ తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రతినిత్యం గమనించాలని వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను వినాలని కోరారు. ఈ రోజులలో సమాజంలో జరుగుతున్న వివిధ రకాల చెడులకు విద్య లేకపోవడమే కారణమని సరైన విద్యనభ్యసిస్తే సకల సమస్యలు దూరం అవుతాయని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, దుస్తులు డిజిటల్ తరగతులు తదితర వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు ఆరెందుల సంధ్య మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పని చేయాలని కోరారు . ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మహాదేవ పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన కొక్కు పద్మ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధూకర్‌కు తెలుపగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,50,000రూపాయల ఎల్‌వోసి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌వోసీని పెద్దపల్లి జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి ఎల్‌వోసీ పత్రాన్ని శనివారం అందజేశారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**

విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని గోపనపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జంపాల లింగమూర్తి తెలిపారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలలో మనఊరు-మనబడి పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి, ప్రస్తుత విద్యా క్యాలెండర్ ప్రకారం పాఠశాలలో చేయబోవు కార్యక్రమాలను తెలియజేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాల్సిన అవసరమున్నదని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం మేరకు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం పూట ప్రత్యేక తరగతులు నిర్వహించే విషయం పరిశీలిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల చైర్మన్ బెల్లం కుమారస్వామి, వైస్ చైర్మన్ బండ్లోజు సరిత, ఉపాధ్యాయులు నాసం శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర, సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు



**నవతెలంగాణ-ఐనవోలు**

ఉడుత గూడెం పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశమును విద్యాశాఖాదేశానుసారం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించవలసిన సమావేశం ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెం నందు హెచ్ఎం చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అలాగే గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులచే వివిధ రకాల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం సన్నబియ్యంతో భోజనం, వారానికి మూడు గుడ్లు ఇస్తూ ఉదయం వేళ రాగి జావా ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం ఆనందకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, తల్లిదండ్రులు చిలుముల రమేష్, చిదురాల అనిల్, చిదురాల స్వర్ణలత, ఇల్లందుల రేణుక, కంజర్ల శ్రావణి, తాటికాయల మరియమ్మ, మిద్దెపాక నాని, ఆకుల పెళ్లి రవి, తాటికాయల అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లు రవికి పద్మ జన్మదిన శుభాకాంక్షలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లు రవి జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మర్యాద పూర్వకంగా కలిసి అతనికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



**నవతెలంగాణ-నల్లబెల్లి**

మండల కేంద్రంలోని బిసి హాస్టల్ నిర్వహణను అసిస్టెంట్ బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం. సురేందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం సాయంత్రం ఆహారము ఏవిధంగా పెడుతున్నారని, మంచి ఆహారాన్ని అందిస్తున్నారు లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి వండిన ఆహారాన్ని కూరలను పరిశీలించి విద్యార్థులకు సకాలంలో మెను ప్రకారం ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. బిసి హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉన్న విషయం తెలిసినదే కాగా ఇతర ప్రదేశానికి మార్చాలని హాస్టల్ వార్డెన్ తో మాట్లాడారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అందే రవి, సిబ్బంది కిషన్, అనిల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### జీపీ కార్మికులకు పలువురు నాయకుల సంఘీభావం







**గణపురంలో:** గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శనివారం వంటావార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మెకు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్. జిల్లా కో కన్వీనర్ గడ్డం కవితలు సంఘీభావం తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె శనివారం పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. పది రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది లేకపోవడం వల్ల గ్రామంలో చెత్తాచెదారం పేరుకు పోయిందన్నారు. ఈకార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి, మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు, రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, పొన్నం రఘు, సిబ్బంది జెన్నె రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు.

### మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**మల్హర్‌రావులో:** గ్రామపంచాయతీ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన తాడిచెర్లలో జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా మాట్లాడారు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని బూటకపు హామీలిచ్చి చిన్నచిన్న ఉద్యోగులపై అధిక పని భారం మోపడమే కాకుండా కనీసం వారికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి, కారోబార్లకు గత ఐదు నెలల నుండి జీతాలు చెల్లించలేదని, వారి కుటుంబాలు ఏవిధంగా జీవనం కొనసాగించాలో అయోమయ పరిస్థితిలో ఉన్నారని, తక్షణమే వారి జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 51ని సవరించి, ప్రమాదంలో మరణించిన వర్కర్లకు రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పిఆర్‌సీ విధానాన్ని అమలుపరిచి పర్మినెంట్ చేయాలని, 12 గంటల దినాన్ని పెట్టి వారిచే వెట్టి చాకిరీ విధానానికి స్వస్తి పలికి, ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలని, అర్హతలు ఉన్న కారోబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్లు ఇవ్వాలని, గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి కనీస మౌళిక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి గిట్ల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గంగాధర్ సమ్మయ్య, చంద్ పాషాలు పాల్గొన్నారు...

**పలిమెలలో:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో గత పది రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు మండలంలో ఉన్న ఎనిమిది గ్రామపంచాయతీల లోని ఏడు గ్రామపంచాయతీల సర్పంచ్‌లను, ఉపసర్పంచ్ లను, పలిమెల గ్రామపంచాయతీలోని ఉపసర్పంచ్‌ని కలిసి తమ యొక్క డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ దానికి మీయొక్క మద్దతు కావాలని మా యొక్క డిమాండ్ల ను ప్రభుత్వం నెరవేర్చడంలో మీ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వివిధ గ్రామాల యవకులు, పెద్దలు మా సమ్మెకు మద్దతు తెలిపాలని కోరుతూ మండలంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు సర్పంచులకు, ఉప సర్పంచ్‌లకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా పలిమెల మండలంలోని ముకునూరు సర్పంచ్ ఆలం సత్యనారాయణ, నీలంపల్లి సర్పంచ్ రేగా నరేష్, దమ్మూరు సర్పంచ్ మడే. చుక్కమ్మ, సర్వాయిపేట సర్పంచ్ జనగామ సమ్మక్క, పలిమెల ఉపసర్పంచ్ లాట్కారి. వెంకన్న, పంకెన సర్పంచ్ బొచ్చు. శ్రీనివాస్, మోదేడు సర్పంచ్ చిడె. నాగయ్య, లెంకలగడ్డ సర్పంచ్ తోట. రమాదేవిలను కలిసి తమ సమ్మెకు మద్దతు తెలపాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పలిమెల మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల అధ్యక్షులు కలుగూరి నాగయ్య మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అందరూ తమ కుటుంబాలను భద్రంగా చూసుకునే సమయంలో మేము తమ కుటుంబాలను, తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించామని అన్నారు. అధికారులు ఇచ్చిన ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ కరోనా కష్టకాలంలో సేవ చేయడంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ సేవలను నిర్వర్తించారన్నారు. ఇలాంటి అనేక రకాల సేవలు అందించిన మాకు సరైన జీతాలు, ఉద్యోగ భద్రత, భీమా మొదలైన అనేక వెసులుబాట్లు తమకు కల్పించాలని, తమను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ సమ్మెకు గ్రామాలలోని యువకులు కూడా మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల ఉద్యోగ, కార్మిక సిబ్బంది, సర్పంచ్, ఉపసర్పంచ్, యవకులు తదితరులు పాల్గొన్నారు.

**మహదేవ్‌పూర్‌లో:**

రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మహదేవ్‌పూర్ మండలంలో పదో రోజు సమ్మెలో భాగంగా జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, కుదురుపల్లి ఉప సర్పంచ్ గోగుల లక్ష్మణ్‌లు శనివారం సమ్మెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల న్యాయపరమైన డిమాండ్స్ అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా పదవరోజు వంటవార్పు కార్యక్రమంా నిర్వహించారు. ఈకార్యక్రమంలోమండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్,ఐదు మండలాల ఇన్‌ఛార్జ్‌లు రాజబాబు గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**భూపాలపల్లిటౌన్‌లో:** గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు ఇచ్చంతుల విష్ణుల అధ్వర్యంలో కార్మికులకు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశానికి ఒక సిపాయి ఎంత అవసరమో గ్రామానికి కూడా సఫాయి కార్మికుడి సేవలు కూడా అంతే అవసరమన్నారు. గ్రామాల్లో కోడి కూయక ముందే లేచి ఎండనక వాననక అహర్నిశలు కష్టపడుతూ గ్రామాల్లోని ప్రజలెవ్వరు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని వారి యొక్క ప్రాణాలను సైతం పణంగా పెట్టి శ్రమించేది కేవలం సఫాయి సిబ్బంది మాత్రమే అన్నారు. అలాంటి కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. వారి సేవలను గుర్తించకుండా ఏసీలలో కూర్చుండే వారికి జీతాలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ అధికార ప్రతినిధి బట్టు రవి, ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్, తోట ఓదేలు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కుమార్, వేణు. సీనియర్ నాయకులు గీస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**కాటారంలో:** కాటారం మండల కేంద్రం లో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 10 రోజులుగా చేస్తున్న దీక్షా శిబిరాన్ని శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని బూటకపు హామీలిచ్చి చిన్నచిన్న ఉద్యోగులపై అధిక పని భారం మోపడమే కాకుండా కనీసం వారికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామపంచాయతీ కారోబార్లకు గత ఐదు నెలల నుండి జీతాలు చెల్లించలేదని వారి కుటుంబాలు ఏ విధంగా జీవనం కొనసాగించాలో అయోమయ పరిస్థితిలో ఉన్నారని, తక్షణమే వారి జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పిఆర్సి విధానాన్ని అమలుపరిచి పర్మినెంట్ చేయాలని, 12 గంటల దినాన్ని పెట్టి వారిచే వెట్టి చాకిరీ విధానానికి స్వస్తి పలికి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని అన్నారు. అర్హతలు ఉన్న కారోబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి కనీస మౌలిక ఏర్పాట్లు చేయాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయా రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసల రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు దోమల సమ్మయ్య బొంతల రవిలు పాల్గొన్నారు.

# నోట్ బుక్ ధరలకు రెక్కలు

### విద్యార్థులు, తల్లిదండ్రులపై మోయలేని భారం

### జీఎస్టీ పరిధిలోకి నోట్ బుక్కులు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

పేద, మధ్యతరగతి ప్రజలు కరోనాతో బతుకుజీవుడా అంటూ ఎలాగోలా జీవితాలు వెల్లదీస్తున్న తరుణంలో నోట్ బుక్కుల, పాఠ్యపుస్తకాల ధరలు ఒక్కసారిగా ఐదు నుంచి పది శాతం పెరగడంతో తలలు పట్టుకుంటున్నారు. దీనికి తోడుగా కేంద్రం ప్రభుత్వం జీఎస్టీ పరిధిలోకి నోట్ బుక్కులు, పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్పనర్ తదితర వస్తువులపై జీఎస్టీ భారం వేయడంతో సామాన్యుల బతుకులు ఛిద్రవుతున్నాయి. చిన్నసైజు నోట్ పుస్తకం నుంచి లాంగ్ నోట్స్ వరకు ప్రతి పుస్తకానికి రూ.10 నుంచి రూ.25 వరకు పెరిగింది. ఒక్కసారి ఈస్థాయిలో ధరలు పెరగడం ఇదే మొదటిసారని వ్యాపారులు అంటున్నారు.

### తరగతులు వారిగా

ఇంగ్లీషు మీడియం నర్సరీ విద్యార్థుల నోట్ బుక్స్ ఒక్కొక్క సెట్ కోసం రూ.400, ఎల్‌కేజీ కి రూ.500, యూకేజీకి రూ.600 ధరలున్నాయి. ఒకటి నుంచి 5వ తరగతి వరకు ఒక్కో సెట్ కు రూ.700, ఆరు నుంచి 10వ తరగతి వరకు నోట్ బుక్స్ ధరలు రూ.900 వరకు అవుతున్నాయి.

### ముడి సరుకుల ధరలు పెరగడంతో

రెండు సంవత్సరాలుగా కారోనా మహమ్మారి కారణంగా పాఠశాలలు మూత పడటంతో నోట్స్ విక్రయాలు జరగలేదు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధం ఫలితంగా చైనా నుంచి పేపర్ దిగుమతులు నిలిచిపోయాయని బుక్ స్టాళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. స్వదేశంలో పేపర్ ముడిసరుకుల ధరలు పెరగడంతో నోట్ బుక్స్ తయారీ చేసే చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. దీంతో బుక్స్‌ను పెద్ద పారిశ్రామిక సంస్థలే ఉత్పత్తి చేస్తున్నాయి. ఈక్రమంలో బడా వ్యాపారులు సిండికేట్‌గా మారి ఇష్టానుసారంగా ధరలను పెంచారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ చార్జీలు,పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంతో పేపర్ ధరలు కూడా పెరిగిపోయాయని నోట్ బుక్స్ విక్రయదారులు చెబుతున్నారు.

### ధరలు ఇలా

బ్రాన్ సైజ్ వైట్ నోట్ బుక్ 132 పేజీల ధర గతంలో రూ.19 ఉండగా ప్రస్తుతం రూ.30కి పెరిగింది. 160 పేజీల ధర రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.35 కు పెరిగింది.200 పేజీల లాంగ్ నోట్ బుక్ ధర రూ.40 ఉండగా, ప్రస్తుతం రూ.50 కి పెరిగింది. గతంలో 240 పేజీల బుక్ ధర రూ.45 ఉండగా, ప్రస్తుతం రూ.55 ఉంది. 320 పేజీల నోట్ బుక్ ధర రూ.55 ఉండగా, ప్రస్తుతం రూ.70 కి చేరింది. 400 పేజీల బుక్ రూ.65 నుంచి రూ.80 కి పెరిగింది. అలాగే రఫ్ నోట్ బుక్స్ ధరలు కూడా బుక్ రూ.10 నుంచి రూ.15కి పెరిగింది.

అలాగే చిన్న సైజు (అప్న రకం) నోట్స్ మూడేళ్ళ నుంచి విద్యార్థులు వాడకపోగా ప్రస్తుతం రూ.5కు పెరిగింది. అలాగే ఫిజికల్ సైన్స్, బయోలోజికల్ రికార్డులు, జిరాక్స్ పేపర్ బాండిల్, పరీక్ష పేపర్ల బాండిల్ రూ.50 కి పెరిగాయి.

### నోట్స్ బుక్స్‌లపై జీఎస్టీ సరికాదు

ఎన్నడూ లేని విధంగా ఈసంవత్సరం నోట్‌బుక్స్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికితోడుగా ప్రభుత్వం పాత పుస్తకాలు, నోట్ బుక్కులు, పెన్నులు,"ఎన్సిళ్లు, చాట్సర్, చాట్స్, గ్రాఫ్ పేపర్,డ్రాయింగ్, ప్రింటింగ్, ఇంక్ లు తదితర వస్తువులపై జీఎస్టీ భారాన్ని మోపడం, పేదలకు విద్యను దూరం చేయడమే. కరోనా కారణంగా కకావికలమైన పేద, మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వాలకు కనికరం లేకపోవడం విచారకరం.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**నవతెలంగాణ-కాటారం**



మండలంలోని ప్రతాపగిరి గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పిట్టల రమేష్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. శనివారం ప్రతాపగిరి, చిదనేపెల్లి గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. చిదనేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండం బాపు కుటుంబ సభ్యులను, కాటారంలో ఇటీవల మరణించిన మంత్రి లచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసల రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు దోమల సమ్మయ్య, బొంతల రవి, రాజు, బిసుల ఎర్రయ్య, అంగడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుకు స్వాగతానికి తరలిన నాయకులు




**నవతెలంగాణ-మహాముత్తారం**

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువుకున్న యూనివర్సిటీని సందర్శించడానికి వెళ్లిన జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట మధుకర్ లండన్ పర్యటన ముగించుకొని శనివారం స్వదేశానికి తిరిగి వస్తున్నటువంటి బహుజన బాంధవుడు, పేద ప్రజల పెన్నిధికి మహాముత్తారం మండలం తరపున బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వాగతం తెలిపేందుకు హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి బయలుదేరడం జరిగింది.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కి ఎంపికైన మన్విత

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి రనిక రత్నకుమార్ దంపతుల కుమార్తె మన్విత హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు ఎంపికయింది. ఐటిడిఏ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒకటో తరగతి ప్రవేశాల ఎంపిక చేపట్టాక గట్లకానిపర్తికి చెందిన మన్విత ఎంపికైనట్లు తండ్రి రత్నకుమార్ తెలిపారు. మన్విత ఎంపిక కావడం పట్ల నాగార్జున పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్, ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, వార్డు సభ్యులు బొమ్మకంటి ఆనందం, గ్రామస్తులు బొమ్మకంటి రాజేందర్, నాగరాజు, కుమార్, నరేష్, శ్రీకాంత్, సురేష్ లు హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-నల్లబెల్లి**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి, ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు, యువకులు ఇతర పార్టీల నుండి శనివారం ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరి కండువా కప్పుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గాన్ని నల్లబెల్లి మండల అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎంపీ పల్లి సర్పంచ్ ఊరటి అమరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గంధ శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ ఏడాకుల రవీందర్, ఉపసర్పంచ్ అనంతరెడ్డి పార్టీ గ్రామ కార్యదర్శి కిషోర్, మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-వరంగల్**

వరంగల్ మహ నగరపాలక సంస్థ పరిధి 22 డివిజన్‌లో పోచమ్మ గుడి ఎస్సీ కాలనీ వీధిలో నూతనంగా సీసీ రోడ్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి సీసీ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఇప్పటికీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. నాణ్యతను తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో స్థానిక కార్పొరేటర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పి హ్యాపీ షాప్ మినీ స్టోర్ ప్రారంభం




**నవతెలంగాణ-మట్టెవాడ**

వరంగల్ సెంట్రల్ జైలుకు ఎదురుగా ఉన్న కల్పలత సూపర్ బజార్ హిందుస్థాన్ పెట్రోలియం బంకులో హెచ్‌పి హ్యాపీ షాప్, షాపింగ్ స్టోర్‌ని శనివారం ఘనంగా ప్రారంభించారు. కల్పలత సూపర్ బజార్ పెట్రోల్ బంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెచ్ పి హ్యాపీ షాప్‌ను చీఫ్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, వరంగల్ ఏసిపి బోనాల కిషన్‌లు సంయుక్తంగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ సహకార రంగంలో ప్రతిష్టాత్మకంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి పెట్రోల్ బంకులో వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తుండడంతో వినియోగదారులకు మరింత దగ్గర అయ్యేందుకు హెచ్‌పీ హ్యాపీ షాప్ మినీ స్టోర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవాలని, నాణ్యతతో కూడిన పెట్రోల్, డీజిల్ అందించడంతోపాటు మినీస్టోర్‌లో సామాన్లను అందిస్తామని అన్నారు.

ఈకార్యక్రమంలో డిస్టిక్ కో ఆపరేటివ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు హెచ్‌పీసిఎల్ చీఫ్ డివిజన్ మేనేజర్ రావు సిద్ధార్థ, కల్పలత సూపర్‌బజార్ అధ్యక్షులు వర్ధమాన్ జనార్దన్, మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్‌రావు, వాయిస్ చేర్మెన్ షఫీ అహ్మద్, డైరెక్టర్లు గుర్రాల ప్రభాకర్ రెడ్డి అయ్యాల దానం, స్నేహలత, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్‌కు పరామర్శ



నవతెలంగాణ-గూడూరు

మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ ఇటీవలే హైదరాబాద్‌లోని హాస్పిటల్‌లో సర్జరీ చేయించుకోగా శనివారం గూడూర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పరామర్శించారు. గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు కత్తి స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కంకటి ఉప్పలయ్య, మండల నాయకులు బుడిగే సతీష్, మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు గణపురపు అంజయ్య పరామర్శించడం జరిగింది.



## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఎంపీటీసీ రవీందర్ నాయక్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా మంత్రి నివాసంలో మహబూబాబాద్ జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ శనివారం పుష్పగుచ్ఛం అందించి, మర్యాదపూర్వకంగా కలిశారు. రవీందర్ నాయక్ మండల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు.

## గిరిజనులకు ఇప్పటి వరకు స్వాతంత్రం రాని రోజులు

### సేవాలాల్ సేన మండల అధ్యక్షులు ధరావత్ రమేష్ నాయక్



నవతెలంగాణ-నర్మెట్ట

సేవాలాల్ సేన రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపుమేరకు ఈరోజు నర్మెట్ట మండలంలో ఉన్నటువంటి గిరిజన తండాలు బదియ తండా, రత్నతండ, శివ భికియ తండా, సంఘటితతండా, లుంబియా తండా, రాళ్ల బాయ్ తండా, అమర్ సింగ్ తండా, కన్నెబోయిన గూడెం, ధరావత్ తండా, రేకుల తండాలను సేవాలాల్ సేన జిల్లా మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో గిరిజనుల పరిస్థితి ఈ రోజు వరకు అలానే ఉందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా తొమ్మిది సంవత్సరాల కాలం పూర్తవుతున్న కూడా గిరిజన తండాలలో రోడ్ల సౌకర్యం లేని పరిస్థితి ఉందని వారు అన్నారు. ఎమ్మెల్యే, జెడ్పిటిసి, ఎంపిటిసి ప్రజా ప్రతినిధులు పై విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రత్న తండాలో ఉన్న సమస్య లాగా మిగతా తండాలకు కూడా సమస్యలు రాకూడదన్నారు. కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే తండాలలో సందర్శించి మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఆ హామీ అలానే ఉండిపోవడం జరిగింది.ఇప్పటికైనా నర్మెట్ట మండలంలో ఉన్నటువంటి గిరిజన తండాలలో ఉన్న సమస్యలను పరి ష్కరించాలని హెచ్చరించడం జరిగింది. తండాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వచ్చే ఎలక్షన్లో తగిన బుద్ధి చెపుతామన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధికార ప్రతినిధి బానోత్ రమేష్, ప్రధాన కార్యదర్శి వినోద్, తేజావత్ మోహన్, నేతవత్ అరుణ్, రాజు, మలకపేట గ్రామ అధ్యక్షుడు బానోత్ సురేష్, లకావత్ రామన్న, వినోద్, అశోక్, రఘు, నరేష్, అనిల్ చౌహన్, యాకూబ్, వినోద్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేశిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద గీత కార్మిక సామాజిక వర్గ కుటుంబానికి 2,50,000. రూపాయల ఎల్‌ఓసీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద గౌడ సామాజిక వర్గానికి చెందిన బాల్నే రమేష్‌కు అందజేశారు. ఆంజనేయులు రోడ్డుప్రమాదములో తలకు తీవ్రగాయం కాగా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుండడంతో బాధితుడు పేద కుటుంబం కావడంతో ఇట్టి విషయం స్థానిక నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎల్‌ఓసీ మంజూరు పత్రాన్ని ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్‌కు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు హరీష్ రావు, ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిద్దు, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, ఆంజనేయులు, నరేష్ కొట్టల, బొంగోని భాను, ప్రవీణ్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎంసి చైర్మన్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఎస్ఎంసి చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి శనివారం రోజున మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచిన సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలు తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా వడ్డిస్తున్నారని వివరాలు తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. అలాగే గత రెండు సంవత్సరాల కాలం నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన వేతనాలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతమూడు సంవత్సరాల కాలం నుండి గ్రామ పంచాయతీకి సంబంధించిన మురుగునీరు పాఠశాల ఆవరణలో చేరి ఈగల దోమలు బారిన పడి విద్యార్థులు ఆరోగ్యాలు నష్టపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని తక్షణమే పాఠశాల ఆవరణలోకి వచ్చే గ్రామపంచాయతీ మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా బయటికి పంపించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయన వెంట ఉన్నారు.

## విద్యతోనే ఉన్నత చదువులు సాధ్యం : జెడ్పీటీసీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి జఫర్గఢ్ జెడ్పిటిసి ఇల్లందుల బేబి శ్రీనివాస్ అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ విద్యార్థుల యొక్క చదువు పట్ల కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశాలకు తల్లిదండ్రులు ప్రతిఒక్కరు హాజరుకావాలన్నారు.గత ఏడాది తరగతిలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందచేశారు.విద్య ద్వారానే, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని తెలియజేశారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, లక్ష్యసాధనలో విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజనాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ చైర్మన్ కుంభోజి మహాదేవ్,పేరెంట్స్ తాళ్లపల్లి రమేష్, మాచర్ల చందర్, చెన్నూరి రమేష్, సారయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తుల వారికి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో శనివారం బిసి రజకులు కులవత్తుల వారికి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కు పెద్ద నాగారం గ్రామానికి చెందిన కృష్ణకు శనివారం ఎంపీపీ టేకుల సుశీల యాగిరెడ్డి అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలములో అన్ని గ్రామాలలో దరఖాస్తులు 530 దరఖాస్తులు వచ్చాయని, అందులో భాగంగా ప్రతి గ్రామానికి ఒకరిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. త్వరలో అన్ని గ్రామాలకు బిసి కుల వృత్తులకు చెక్కులు పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీవో సత్యనారాయణరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్, రైతు సమన్య జిల్లా సభ్యులు తోట సురేష్, పటేల్ రామన్న గౌడ్, పెద్ద నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు వీరస్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

### సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఉపాధ్యాయులకు సహకరించాలని అవుతాపురం సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల కదలికలను నిశితంగా గమనిస్తూ ఉండాలని, వారి సామర్థ్యాలను వెలికి తీయడంలో ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. విద్యతోనే సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమని, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. పుస్తక పఠనంతో విద్యార్థులకు మేధోసంపత్తి పెరుగుతుందని, విద్యార్థులందరూ పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింస్వామి ఆలయంలో శనిత్రయోదశి పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

శని త్రయోదశిని పురస్కరించుకొని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శనిత్రయోదశి విశేషాన్ని పురస్కరించుకొని ఆలయ అధికారుల నేతృత్వంలో అర్చకులు నవగ్రహ మండపంలో శనీశ్వరుడికి ప్రత్యేకంగా నువ్వుల నూనెతో తైలాభిషేకం, నలుపు పట్టు వస్త్రాలతో అలంకరణ నీరాజన మంత్రం పుష్పములతో వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జీపీ భవనాలను వెంటనే పూర్తి చేయాలి : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలో నూతనంగా చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, హరి హారంలో లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టీ కల్చర్ ప్లాంటేషన్ల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి ఆయన పంచాయతీ రాజ్ కమీషనర్ హనుమంతరావు, స్పెషల్ కమీషనర్ ప్రసాద్‌లతో కలిసి అదనపు కలెక్టర్లు, డిపిఒలు, డిఆర్‌డిఒలతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలని, గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, నిర్ణీత లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్ర పర్యటనలు చేసి కింది స్థాయి ఉద్యోగులను, సిబ్బందిని వేగిర పరచాలని సూచించారు. సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రభుత్వం అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 12,706 గ్రామ పంచాయతీలలో 6,544 పంచాయతీలకు భవనాలున్నాయన్నారు. మిగతా 6,225 పంచాయతీలలో 3,622 పంచాయతీల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు, నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌డిఒ రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచేలా ప్రభుత్వం యోచిస్తున్నదని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. కమిషనర్ పుష్పాల సరస్వతి, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లతో కలిసి శనివారం స్థానిక జడ్పి హెచ్ఎస్ స్కూల్ నందు జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రతి తరగతిలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల చదువు, పరీక్ష ఫలితాలు తెలుసుకోవడంతో పాటు మధ్యాహ్న భోజన అమలు తీరును స్వయంగా పర్యవేక్షించవచ్చు అన్నారు. మన ఊరు మనబడి, ఆంగ్ల మాధ్యమం అమలుపై తల్లిదండ్రులు తెలుసుకొని ఉపాధ్యాయులకు సూచనలు చేయవచ్చు అన్నారు.ప్రగతి ఆధారంగా వివిధ పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు తయారు చేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఉన్నతాధికారులకు పంపించాలని దీంతో పాఠశాలల్లోని సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. సమావేశ నిర్వహణలో మినిట్స్ బుక్ తప్ప నిసరిగా నిర్వహించాలని, సమావేశానికి హాజరైన తల్లిదండ్రుల వివరాలను సిఆర్పిల ద్వారా ఎంఆర్‌సికి అందిస్తే వారు జిల్లా కార్యాలయాలకు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పాఠశాలప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



నవతెలంగాణ-ములుగు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బాపూర్‌లో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కందాల రామయ్య 20 వేలరూపాయల విలువైన పుస్తకాలను శనివారం పాఠశాల గ్రంథాలయానికి అందజేసి విద్యార్థులకు, గ్రామస్తులకు స్ఫూర్తిగా నిలిచారని అబ్బాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ కాలా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో అందరికి ఉపయోగ పడే విధంగా సామాజిక గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు .ఈ సంద్భంగా కందాల రామయ్య మాట్లాడుతూ జ్ఞాన సంపాదనకు పుస్తకాలే నిజమైన వనరులని, విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న మంచి మంచి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించి గొప్ప వ్యక్తిగా ఎదగాలన్నారు. పాఠశాల గ్రంథాలయానికి ఉపాధ్యాయుడు రామయ్య విలువైన పుస్తకాలను అందజేయటం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమాన్, సురేందర్, పాపిరెడ్డి, రవీందర్, శ్రీధరస్వామి, శ్రీదేవి, ప్రభావతి, రమేశ్, గ్రామస్తులు అకుతోట శంకర్ తలిదండ్రులు పాల్గొన్నారు

## తెలంగాణలో మార్పు కోసం మహా ఉద్యమం

### అఖిల భారత విద్యార్థి పరిషత్తు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణములో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో దగా పడ్డ తెలంగాణలో మార్పు కోసం మహా ఉద్యమం పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగదారి సిద్దు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో దోపిడీకి గురైన తెలంగాణ, నేడు స్వరాష్ట్రంలో అంతకు మించి దోపిడికి గురవుతున్నదని, పన్నెండు వందల మంది అమరుల త్యాగాల పునాదుల పై ఏర్పడ్డ తెలంగాణ ఏక కుటుంబ పాలనలో దగా పడిందని తెలిపారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగ యువతకు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని ఆరోపించారు.దగా పడ్డ తెలంగాణలో మార్పు కోసం ఏబీవీపి మహా ఉద్యమం చేపట్టింది అని, ఆగస్టు1న హైదరాబాద్లో లక్ష మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మనోజ్,సాయి,నవ్య,శ్రీవాణి, రవి, పూజిత, దివ్య, శివ, సాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అన్నారు.శనివారం మండలంలోని ప్రాథమిక పాఠశాల అమ్మాపురంలో జరిగిన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని, ప్రభుత్వం విద్యార్థులకు మన ఊరు మన బడి పేరిట అన్ని వసతులను కల్పించడంతో పాటు రెండు జతలబట్టలు, పుస్తకాలు,పౌష్టికఆహారం అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు హరికృష్ణ చారీ, వెంకన్న, శ్రీనివాసాచారి, రత్నాషేకర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చీటూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య భార్య ఎర్ర సోమక్కా శనివారం ఉదయం మరణించారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు 3000 ఆర్థిక సహాయం అందచేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితోపాటు బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు అయిల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాకీర్త ఎల్లయ్య, వార్డ్ నంబర్ మబ్బురేఖ కుమార్, రైతు కోర్డినేటరు ఎల్లయ్య ,సీనియర్ నాయకులు పసుల ఎల్లయ్య, మల్యారం సోమయ్య, చిలుపురం కుమారస్వామి, ఎండీ.జానీ పాషా, మల్యాపురం రవి, చిలుపురం ఆంజనేయులు, యరవ శ్రీను, గోదారి అంజనేయులు,ఎర్ర మల్లయ్య, విరిగోని పరమేశు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పల్లాతో ఆశీర్వాదం



నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ చిట్ల ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన స్వగృహంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వీరితో ఎంపిపి జయశ్రీ, మాజీ మర్కెట్ డైరెక్టర్ రాజు ఉన్నారు.

## రమేష్ సత్కరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-గూడూరు

గూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నునవత్ రమేష్ బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షులు రాష్ట్ర రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నునావత్ రమేష్‌ను రేవంత్ రెడ్డి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి పని చేయాలని సూచించారు.



## ఉచిత కరెంటు వద్దంటున్న కాంగ్రెస్‌కు రాజకీయ సమాధి తప్పదు : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతాంగానికి 2014లోపు సాగుకు అందిన కరెంటు, ప్రస్తుత వ్యవసాయ సాగుకు తెలంగాణ సర్కారు అందిస్తున్న ఉచిత నాణ్యమైన కరెంటు ఏవిధంగా ఉందో రైతులకు తెలుసునని, ఉచిత కరెంటు వద్దంటున్నా కాంగ్రెసోల్లకు రాజకీయ సమాధి తప్పదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాటి సీఎం చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న ఫలాలను ఓర్వలేక చేస్తున్న విమర్శల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో కొనుగోలు కేంద్రాలు, కల్లాలు లేవని, ఆనాడు వచ్చిరాని కరెంటుతో అర్ధరాత్రి రైతులు అరిగోసలు పడేదని అన్నారు. నాడు కెపాసిటర్లతో విద్యుత్ వస్తే, ఇప్పుడు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. కరెంటు వైర్లు పట్టుకుని చూస్తే తెలుస్తుంది. రైతులకు ఉచితవిద్యుత్ వద్దని, రైతుకు వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ ఆమాటల్ని వెనక్కి తీసుకోవాలన్నారు. రాబోయే నాలుగు నెలలు క్షేత్రస్థాయిలో ప్రతీ రైతుకు తెలిసే విధంగా మూడు పంటల కేసీఆర్ బీఆర్ఎస్ కావాలా... మూడు గంటల కరెంటు చాలునన్న కాంగ్రెస్ రేవంత్ కావాలా రైతులు తేల్చుకోవాలని సూచించారు. ఈక్రమంలో నాలుగు నెలలపాటు మూడు పంటల కేసీఆర్ బీఆర్ఎస్ కావాలా... మూడు గంటల కరెంటు చాలునన్న కాంగ్రెస్ రేవంత్ కావాలా నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రైతులను చైతన్యం చేసేందుకు కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలో రైతు వేదికల వద్ద ఈనెల 17నుంచి27 వరకు పది రోజుల కార్యాచరణతో వెయ్యి మందికి తగ్గకుండా రైతు కమిటీలు, రైతు కోఆర్డినేటర్లు సమన్వయంతో, ప్రజాప్రతినిధులంతా కలిసి దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఎంపిపి కందుల రేఖాగట్టయ్య, సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు సరిత, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎంపిటిసి దయాకర్, గుర్రం రాజు, తోట సత్యం, స్వాతి శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి రెడ్డి, మౌనిక, ప్రజా, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిక్షపతి మృతి పార్టీకి తీరని లోటు : రాంచందర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గడపురం బిక్షపతి (56) అకాల మృతి పార్టీకి తీరని లోటని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు అన్నారు. బిక్షపతి పార్థీవ దేహంపై శనివారం నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గత ముప్పై ఏళ్లుగా ఆయన పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. పార్టీ ఉన్నతికి పాటు పడిన గొప్ప నాయకుడు బిక్షపతి అని కొనియాడారు. ఆయన అకాల మరణం అత్యంత బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లేగా రామ్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కోటేశ్వర్, దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, పల్లె కుమార్, తలారి సోమయ్య, రవి, రాజేష్, ఉపేందర్, బొచ్చు సురేష్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చీటూరు గ్రామంలో మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య సతీమణి ఎర్ర సోమక్క శనివారం మరణించారు. సోమక్క పార్థివ దేహాన్ని తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5000/- ఆర్థిక సాయం అందించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. సోమక్క అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన్నారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి కట్టడి మనందరి బాధ్యతగా భావించాలి

నవతెలంగాణ-గార్ల

క్షయ వ్యాధి బారినపడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకో వాలని,దానిని నివారించడం మనందరి బాధ్యత గా భావించాలని సర్పంచ్ కోషిని బాబురావు అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో సర్పంచ్ బాబురావు ఆధ్వర్యంలో టిబి వ్యాధి పై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి విభాగం అధికారులు ఎస్‌టిఎస్ జయరాం, రాధాకృష్ణలు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణతో పాటు ప్రభుత్వం మందులు అందజేస్తుందని, వ్యాధి గ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటూ ప్రభుత్వం పంపిణీ చేసిన మందులను క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్, బిటిబిసిఎస్ రాము, ఏఎన్ఎం లలిత, దివ్య వాణి, ఆశ వర్కర్లు మంగతాయారు, సిఐటియు నాయకులు యం. గిరి ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు ధర్నా





నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని ముల్కనూరు, గోపాలపురం, రాంపురం తదితర గ్రామాలలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించి గోపాలపురం పాఠశాలలో విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగంలోఎలాంటి సమస్యలు పరిష్కరించక పోవడం విడ్డూరం అని దశాబ్ద ఉత్సవాల పేరుతో కోట్లు ఖర్చుపెట్టిన కేసీఆర్ విద్యారం గంపై ఎందుకు ఖర్చు పెట్టడం లేదని ప్రశ్నించారు. మన ఊరు-మన బడి పథకంలో ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన నిధులను వెంటనే విడుదల చేసి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద కొత్త మెను ప్రకారం ఏర్పాటు చేయాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, నరేష్, పద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ మోడల్ స్కూల్‌ను సందర్శించాలి

### ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆయా విద్యా సంస్థలను సందర్శించాలని, అప్పుడే ఆయా విద్యా సంస్థల్లో తిష్టవేసిన సమస్యలు పరిష్కారమవుతాయని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ డిమాండ్ చేశారు. జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థుల అభ్యర్థనమేరకు ఆయన మిగతా యూనియన్ నాయకులతో కలిసి విద్యార్థులను కలిసారు. పాఠశాల సమస్యలకు నిలయంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ వైఫల్యంతో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పని చేస్తున్న సోషల్, హిందీ, తెలుగు ఉపాధ్యాయులు వేధిస్తున్నట్లు చెప్పారని, దీనిపై ఎన్ఎస్‌యూఐ తరుపున డిఇఒకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలను అందజేస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిన అధికారులు పురుగులతో కూడిన అన్నాన్ని వడ్డిస్తున్నారన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు తమ ఇళ్ళలో నుండి మధ్యాహ్న భోజనాన్ని తెచ్చుకుంటున్నారన్నారు. కనీస వసతులైన బాత్ రూంలు లేవని, తాగు నీటి సౌకర్యం కూడా లేదన్నారు. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, ప్యూరిఫైర్‌ను వాడడం లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఎన్ఎస్‌యూఐ తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శరీష, అరవిందరెడ్డి, సాయి కుమార్, గోపిచంద్ గౌడ్, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్తులకు లక్ష ఆర్థిక సహాయం అందజేయాలి



నవతెలంగాణ-మంగపేట

మేరు కులస్థులకు ప్రభుత్వం లక్ష బీసీ రుణం అందజేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అడుహక్ కమిటీ కన్వీనర్ తాళ్ల సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కమలాపురంలో మేరు సంఘం మండల సమావేశానికి హాజరై మాట్లాడారు. మేరు కులస్తులు తమ కుల వృత్తి ఐన టైలర్ పనిపై ఆధార పడి పేదరికంలో జీవిస్తున్నారని ప్రభుత్వం మేరు ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి లక్ష రూపాయల బీసీ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్నప్రతి మేరు కులస్తులందరికి ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విదంగానే 50 సంవత్సరాలు నిండిన మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందించే యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షుడుగా కొత్తకొండ వీరస్వామి, ప్రధానకార్యదర్శిగా పోడిశెట్టి వినయ్ కుమార్, కోశాధికారిగా గంగాపురం బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా రాజులదేవి నరసింహస్వామి, కొత్తకొండ రవి, రాజుల దేవి అశోక్, పోడిశెట్టి శ్రీనివాస్, బుర్రా వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా గంగాపురం రుద్రయ్య,మునిగాల సంపత్, కొత్తకొండ గోపి, గంగాపురం వీరేష్, దీకొండ మురళీకష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సింగు శ్రీనివాస్, పొడిశెట్టి గణేష్, సోమ లక్ష్మణ్, సింగు సీతారాం, ఓడపల్లి వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.

## 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంగపేట, చుంచుపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్యులు నరేష్, నిఖిల్ కుమార్, యమునలు కోరారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగపేట, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్, నిఖిల్, యమునలు మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యల గురించి సిబ్బందికి వివరించారు. 0 నుండి 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలు అందరూ అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి తల్లితండ్రులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లకావత్ రాజేష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సత్యవతి, హెచ్వీ గంగమ్మ, ముత్తమ్మ సూపర్వైజర్ రాంబాయి హెచ్ఈ జయశ్రీ, పిహెచ్ఎన్ శైలజ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-వాజేడు

పంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె 10వరోజుకి చేరుకుంది.సమ్మెలో భాగంగా వంటా వార్పు నిర్వహించారు.పంచాయతీ కార్మికుల సమ్మెకు ములుగు జిల్లా వ్యవసాయ కార్మికసంఘం, ఆశ వర్కర్ల సంఘం శనివారం మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ గత పది రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దత్తు తెలుపుతూ,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి జీతం పెంచాలని కోరుతూ చేస్తున్న సమ్మెను, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పంచాయతీ కార్మికులను చిన్న చూపు చూస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసే విధంగా చర్యలకు పూనుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులు రాష్ట్ర జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు చిట్టీ బాబు, సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి రావు,మండల నాయకులు దేవయ్య, కష్ణబాబు, రాజేష్, చిన్నా పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులు వంటా వార్పు నిర్వహించారు.


## కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీతోనే పేదలు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతారని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధా మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని శనివారం కార్యకర్తలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని విధాలుగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. ఉచిత విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు మోసపురిత మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు నమ్మట్లేదని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీసెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్,ఎన్ఎస్‌యుఐ నాయకులు పెరుమండ్ల సాగర్, సట్ల యాకయ్య, ఆకుల కొమురయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య అన్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెకు శనివారం 10 రోజుకు చేరుకున్న సందర్భంగా మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీలలో పారిశుధ్య పనులు చేపట్టడంలో కార్మికుల కృషి మరువలేనిది వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారించేంత వరకు సమ్మెను కొనసాగించాలని అందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ సమ్మెలో సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి, నాయకులు పి.రమేష్, దస్తగిరి,కార్మికులు శ్రీను, అశోక్, ఉపేందర్, కిషన్, సిఐటియు మండల నాయకులు యం.గిరిప్రసాద్, టిజిఎస్ రాష్ట్ర నాయకులు జి.మురళి తారక్‌లు సంఘిబావం తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ




**నవతెలంగాణ-నర్సంపేట**

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా గణేస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు ప్రతిబింభింగా ఉన్నాయన్నారు. పాఠశాలలు తెరిచి నెలన్నర రోజులు గడిచినా పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేయలేదన్నారు. విద్యార్థుల సంఖ్యాకు అనుగుణంగా తరగతి గదులు, మూత్రశాలలు, మరుగు దొడ్లు, వంటశాలలు వంటి మౌళిక సదుపాయాలు లేకుండా పోయయన్నారు.నాణ్యమైన భోజనం కూడా అందించిన పాపాన పోలేదని ఆందోళనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు,కిరణ్,సురేష్, సూర్య, ఆకాష్, అశ్విని, మమత,దుర్గ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేకల సుదన్



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

గ్రేటర్ 65వ డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేకల సుదన్‌ను నియమిస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుదన్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. తన ఎంపికకు సహకరించి ఎమ్మెల్యే రమేష్‌తో పాటు కార్పొరేటర్ దివ్య రాణిరాజునాయక్, డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, మాజీ సర్పంచ్ చుంచు రవీందర్, గ్రామ అధ్యక్షుడు మైకేల్ రాజు, ఎస్సీసెల్ అధ్యక్షుడు సంపత్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకశిల పార్కులో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**నవతెలంగాణ-సుబేదారి**

ఏకశిలా పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందంచే శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, అధ్యక్షులు చాడ దశరథ రామ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం గం.7-30 ల నుండి 11-00 వరకు వరకు ఏకశిలా పార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాకర్స్, పార్కు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ వాకర్స్ డిస్టిక్ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లగౌడ్, అసోసియేషన్ గౌరవ సలహాదారులు పడాల సోమయ్య , వంగ రాజి రెడ్డి ,వాకర్స్ అసోసియేషన్ సభ్యులంతా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి ఎంపీపీ బహిష్కరణ ... ఆ వెనువెంటనే అవిశ్వాసానికి నోటీసు



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఎంపీపీ బాదావత్ విజేందర్ , బీఆర్ఎస్ నాయకులు తొగరు చెన్నారెడ్డిలను బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మండల ఆర్ఎస్ఎస్ కన్వీనర్ బుర్రి తిరుపతి తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత కాలంగా ఎంపీపీ విజేందర్, బీఆర్ఎస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. పలుమార్లు మందలించినా వారిలో మార్పు రాకపోవడంతో శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం వీరిద్దరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. పార్టీ వ్యతిరేకంగా ప్రవర్తించిన ఎవరికైనా ఇలాంటి చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జక్క అశోక్, బాల్నె వెంకన్న, గఫర్ పలువురు సర్పంచులు, కో-ఆప్షన్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీపీకి ఎసరు.. అవిశ్వాస నోటీసు..!



ఎంపీపీ బాధవత్ విజేందర్ కు అవిశ్వాసానికి సర్వం సిద్ధమైంది. బీఆర్ఎస్ నుంచి బహిష్కరించిన వెంటనే ఎంపీపీ పదవీ నుంచి తప్పించేందుకు పావులు కదిపారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డిపై దాడికి పాల్పడిన సంఘటన కలకలం సృష్టించింది. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం చెంది పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి సంకల్పించారు. ఆ వెనువెంటనే ఎంపీపీ పదవి నుంచి తొలగించడానికి బీఆర్ఎస్ ఎంపీటీసీలచే అవిశ్వాస నోటీసును ఇన్చార్జి ఆర్డీవో మహేంద్రజీకి అందజేసేలా ఆదేశించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీలకు గానూ బీఆర్ఎస్ కు చెందిన 8 మంది ఎంపీటీసీలు సంతకాలు చేసి అందజేశారు. ఈ మేరకు అధికారులు త్వరలో అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. మెజారిటీ ఎంపీటీసీలు అవిశ్వాసానికి మొగ్గుచూపుతున్నందున ఎంపీపీ విజేందర్ పదవీచ్యుతుడు అయ్యే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కాగా తాజా అనూహ్యమైన పరిణామాలతో చెన్నారావుపేట మండలంలో రాజకీయం వేడెక్కింది.. ఎంపీపీ విజేందర్, బీఆర్ఎస్ నాయకులు విజేందర్ ను సస్పెండ్ చేయడం, పదవీ నుంచి తొలగించే ప్రయత్నాలు సర్వత్రా చర్చనీయాంశమైంది.

## కూరగాయల ధరలకు హద్దులేవి

### సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్



**నవతెలంగాణ-హన్మకొండ**

పెరుగుతున్న కూరగాయల ధరలకు హద్దులేవని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం 31 వ డివిజన్ జ్యోతిరావు పూలే నగర్, ఎమ్మార్ భవన్ లో హన్మకొండ సౌత్ మండల ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శిల విస్తతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా టమాట ధర మండిపోతుంది. విపరీతంగా పెరిగిన ధరలతో కొనుగోలుదారులకు టమాటా మంట పుట్టిస్తుంది. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో టమాట ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఒక్క టమాట ధరలు మాత్రమే కాకుండా, కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిన పరిస్థితులు ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు లబోదిబో అంటున్న ప్రభుత్వం పట్టిచుకోవడం లేదని అన్నారు. ఈ పాలకులకు ఎలక్షన్స్ పైన ఉన్న శ్రద్ధ సామాన్య ప్రజల ఇబ్బందుల పై లేదన్నారు. వెంటనే నిత్యావసరాపై శ్రద్ధపెట్టకుంటే రోడ్ల పై నిరసలు తెలుపుతామని ప్రభుత్వ న్నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, శ్వేతా, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండల పరిధిలో నీ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కాసాని గణేష్ ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీ లో సీటు సాధించినట్లు హెచ్ఎం జన్నపు రెడ్డి ఉమారాణి తెలిపారు. అనంతరం పేరెంట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉమారాణి మాట్లాడుతూ పద వ తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలు పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గణేష్ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు. విద్యార్థి గణేష్ కు మాజీ ఆర్మీ జవాన్ చింత కింది శివకృష్ణ,తెలుగు ఉపాధ్యాయురాలు వేముల మమత నగదు పారితోషికం అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉమారాణితో పాటు ఉపాధ్యాయులు పర్వత రమణారావు,కే.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ. ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, వి. మమత, ఏ. రవికుమార్, జి.సుందర్, కే.మాధవి, టి.మురళి, బి.రవీందర్, కే.మోహన్‌రావు, ఓ.కృష్ణ జూనియర్ అసిస్టెంట్ ఎండి. జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు : డీటీఎఫ్



**నవతెలంగాణ-పర్వతగిరి**

నేటి విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి అన్నారు. పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జడ్పీఎస్ఎస్ పర్వతగిరి పాఠశాల యందు భోజన విరామ సమయంలో 5వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక కరపత్రాలను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ రావు, మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమములో బాగంగా డి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి పాల్గొని మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని దశాబ్దాలుగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఫలితంగా విద్యారంగం అన్ని స్థాయిలోనూ చిక్కిశిల్కమై పోతున్నదన్నారు. ఈ పరిస్థితి మారడానికి కేజీ నుండి పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని అందరికీ సమానమైన కామన్ స్కూల్ విద్యా విధానం కావాలని విలువలతో కూడిన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు మిట్టపల్లినాగేశ్వర్ మాట్లాడుతూ ఈ మహాసభలో నూతన జాతీయ విద్యా విధానం 20 20 తో పాటు విద్యారంగ పరిస్థితులన, ఆర్థిక అంశాలను ,శాస్త్రీయ దక్పథంతో విశ్లేషించే ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, ఉంటాయని సమాజానికి ఉపాధ్యాయ లోకానికి సామాజిక స్పహను హేతుబద్ధ ఆలోచనలు అందించే వేదికగా ఈ మహాసభలు నిలువనున్నాయని ఆయన అన్నారు. ఈ మహాసభలు 2023 అక్టోబర్లో మహబూబునగర్ జిల్లా కేంద్రంలో జరుగునని ఈ మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, మేధావులు, అందరూ ఈ మహాసభల పట్ల హృదయ పూర్వకంగా స్పందించాలని హార్దికంగాను, ఆర్థికంగా సహకరించి మహాసభలు విజయవంతం చేయుటకు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి కందగట్ల రమేష్, బస్కే రాజు, కిషన్, రాజేంద్రప్రసాద్, కలాం,ఎంపీపీ ఎస్ పర్వతగిరిపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి,ప్రసన్న లక్ష్మి ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సమస్యలు పరిష్కారం

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండల పరిధిలోని జోజిపేట, నారాయణ తండలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జూడో యాత్రకు గ్రామాల ప్రజలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. శుక్రవారం సాయంత్రం మొదలైన జోడ యాత్రలో మహిళలతో దొంతి మాట్లాడారు. గ్రామీణ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంగారు తెలంగాణ సాధిస్తామంటూ నాలుగు కోట్ల ప్రజల ఆశలను, ఆకాంక్షలను వమ్ము చేస్తూ నాలుగు కుటుంబాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని దొంతి మాధవ రెడ్డి ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనా! అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యలు అన్నిటికీ పరిష్కారం అవుతాయని ,అధికారంలోకి రాగానే ఇండ్లు లేని వారందరికీ నిర్మిస్తామని తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్యేలు దోపిడీకి అలవాటు పడ్డారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, సర్పంచ్ తుటి పావని రమేష్, మాజీ ఎంపీటీసీ బిల్లా ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీరుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వీరన్న నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలాటి రమేష్, జక్క వెంకన్న అంబాల రవి తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో మహిళపై పోలీసు దౌర్జన్యం

### సస్పెండ్ చేయాలని అని మెపా డిమాండ్

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

వరంగల్ నగర పోలీసు కమిషనర్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఓ వైపు చెబుతున్నప్పటికి మరో పక్క పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడపై ప్రజల్లో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నిరుపేదలు, మహిళల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై నగరంలోని పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏదో ఒక పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందిపై సీపీ వేటు వేస్తున్నప్పటికి ఆ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న అధికారుల పనితీరుపై ఎలాంటి మార్పు రావడం లేదనడానికి చెన్నారావు పేట మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో వెలుగులోకి వచ్చిన ఓ వ్యవహారంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం...మండలం కేంద్రానికి చెందిన వరంగంటి కుమారస్వామి తన సొంత భూమిలో మట్టి పోసుకున్న విషయంపై స్థానిక పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్లు బాధితడు తెలిపాడు. పోలీసుల శనివారం తెల్లవారు జామునే జెసిబితో కుమారస్వామి సొంత భూమిలో ఉన్న మట్టిని తీసివేస్తూ అనరాని మాటలు అన్నారని, వారు ఎంత ప్రాధేయ పడిన కూడా కుమార స్వామినీ, అతని భార్య సవితల పై చేయి చేసుకుని, తలవెంట్రుకలు పట్టి అమానవీయంగా లాగుతూ.. నాన బూతులు తిట్టడం చట్ట విరుద్ధం అని ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేసన్ తెలంగాణ యూనియన్ నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఏసీపీని కలిసి పిర్యాదు చేశారు.

అసలు భూ వివాదాల్లో పోలీస్‌ల జులూం (దౌర్జన్యం) ఎంటనీ, మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ యూనియన్ నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల కష్ణ ముదిరాజ్, కీసరి సాంబరాజ్ ముదిరాజ్‌లు, బాధితుడు కుమారస్వామితో కలిసి ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఏసీపీ తక్షణమే స్పందించి నెక్కొండ సీఐనీ బుధవారం కలిసి పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మెపా నాయకులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం చేసి, పోలీస్‌ల పై తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో మెపాయూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ సిపిని కలిసి సమస్యను వివరిస్తామని తెలిపారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి




**నవతెలంగాణ-కేయూ క్యాంపస్**

తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈరోజు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కో-ఎడ్యుకేషన్ కళాశాల ముందు ధర్నా చేయడం జరిగింది దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ హైదరాబాదులో అరెస్టు చేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు, డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయడం జరిగింది కానీ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని ఈ రోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేద వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంస్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను లందర్నీ రెగ్యులరైజ్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ జరుపుల చందూలాల్, కో కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ కల్పన ,లక్ష్మీ, డాక్టర్ చీకటి శ్రీనివాస్ డాక్టర్ శ్రీధర్ రావు ,శివ ప్రసాద్, అమరేందర్ రెడ్డి, రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

## మల్లు రవికి పద్మ జన్మదిన శుభాకాంక్షలు



**నవతెలంగాణ-పర్వతగిరి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు, మాజీ ఎంపీ మల్లు రవి జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకురాలు తొర్రి పద్మ మర్యాద పూర్వకంగా కలిసి అతనికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగంతో బాధపడుతున్న ప్రతిభ గల నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈనెల 23న నయీంనగర్ లోని చైతన్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళా కు సంబధించిన పోస్టర్‌ను ఇండస్ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి తన క్యాంప్ ఆఫీస్ లో జాబ్ మేళాలో పాల్గొనే వివిధ కంపెనీల ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు.

ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరంగల్ మహానగరం నుండి సుమారు 20 వేల గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారు.ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు దక్కని నిరుద్యోగ యువతీ యువకుల కోసమే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిఅన్నారు.

## డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న బీఆర్ఎస్ : కొండేటి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

దళితులకు అబద్ధపు హామీలు ఇస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుందని మాజీ ఎమ్మెల్యే, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ శనివారం కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. దళిత బంధు పథకం దళితుల జీవితాలలో వెలుగులు నింపడం లేదన్నారు. దళితుడికి ముఖ్యమంత్రి పదవి, మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు లాంటి హామీల లో ఏఒక్కటి నెరవేర్చ లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, డప్పులు కొట్టే వారికి, చెప్పులు కుట్టే వారికి నెలకు రూ.ఐదు వేల పెన్షన్ ఇవ్వలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసురాజు, జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక మార్టిన్ లూథర్, నాయకులు నలిగంటి నర్సింగం, దండు చక్రపాణి, పోలెపాక జనార్ధన్, ఇల్లందుల కిషన్, దామెర సదానందం, కోటి, బాబు, సుదర్శన్, సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, అజయ్ పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి









**నవతెలంగాణ-నెక్కొండ**

గ్రామ పంచాయతీ కార్మికులకు పనికితగిన వేతనాలు అందించి, పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్, టిఎస్ఎస్‌డబ్ల్యూజెఏ వరంగల్ జిల్లా కన్వీనర్ ఈదునూరి మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. జీపి కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలోని నెక్కొండ మండలంలో మండల అధ్యక్షుడు భూక్యనరేష్ అధ్యక్షతన చేపట్టిన సమ్మె 9వరోజుకు చేరగా,టిఎస్ఎస్‌డబ్ల్యూజెఏ వరంగల్ జిల్లా కమిటి తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,769 గ్రామపంచాయతీల్లో సుమారు 50 వేలమంది కార్మికులు చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందిలో ఎక్కువగా ఎస్సి,ఎస్టి సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలే పనిచేస్తున్నారని, వారి జీవనగమనాలను దృష్టిలో ఉంచుకొని పనికి తగిన వేతనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల సైదులు, కమిటి సభ్యుడు బానోత్ రాము, సింగం అరుణ్, జంజాల యాకూబ్, జిపి కార్మికులు శ్రీనివాస్, పాష, వెంకటేశ్వర్లు, బర్ల రాజు, మదార్, నాగమ్మ, హైమ, వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

### జీపీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**శాయంపేట** : జీపీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా నాయకులు జక్కు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నుండి చేపడుతున్న సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ జిపి సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, జీవో నెంబర్ 51ను సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, పాత కేటగిరీలన్నీ యధావిధిగా కొనసాగించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిపి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు విధులు బహిష్కరించి సమ్మె బాటలో పడనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిపి సిబ్బంది అక్కినపల్లి యాకయ్య, కొలగాని రమేష్, బాసాని రమేష్, సూర్యప్రకాష్, రాజు, సదానందం, లింగమూర్తి, రవి, లక్ష్మీ, సరోజన, గీత, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

### మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఎల్కతుర్తి** : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నేటికీ పదో రోజు చేరుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి సంఘీభావం ప్రకటించారు. ఎలుకతుర్తి మండలం లోని గ్రామ పంచాయతీలు సమ్మెలో భాగంగా, వంట వార్పు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట బిక్షపతి మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక చట్టంలో పొందుపరిచిన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించని ఎడల సమ్మెను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్, మంచాల తిరుపతి , ఆదరి రమేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, మండల సహకార దర్శి శనిగారపు రాజకుమార్, గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు రవీంద్రరావు, వెంకటేశ్వర్లు, ఎర్ర సునీల్ ,జీ రమేష్ ,కొమురయ్య, దాట్ల కుమారస్వామి, కోమల స్వరూప, లచ్చమ్మ , మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు అందరూ పాల్గొన్నారు.

**నల్లబెల్లి** : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మండల గ్రామ పంచాయతీ సిబ్బంది తెలంగాణ ఉద్యోగ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరావధిక సమ్మెకు సంఘీభావంగా శనివారం మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు సాధనపెల్లి ధర్మేందర్ ఆధ్వర్యంలో మండలంలోని కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సుధాకర్, పద్మనాభ స్వామి, యాదగిరి, గ్రామపంచాయతీల మండల అధ్యక్షుడు యాకుబ్ పాషా, వెంకటేశ్వర్లు, రవి, చక్రపాణి, బ్రహ్మయ్య, కుమారస్వామి, రాజకుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎన్ టీయూసి 327 యూనియన్‌లో చేరికలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఐఎన్ టీయూసి 327 జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్ ఆధ్వర్యంలో ఆ సంఘం యూనియన్ లో శనివారం భారీగా చేరికలు జరిగాయి. విద్యుత్ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో హెచ్52 యూనియన్ నుండి 15మంది కార్మికులు చేరారు. అనంతరం మాట్లాడుతూ ఐఎన్టియుసి కార్మికుల పక్షపాతిగా నిరంతరం కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసినట్లు తెలిపారు.విద్యుత్ కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తెలిపారు కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వంతో మాట్లాడి అనేక విజయాలు సాధించామని గుర్తించారు. ఫలితంగా ఇతర కార్మిక సంఘాల నుంచి ఆకర్షితులై తమ సంఘంలో చేరుతుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఘనపూర్ డివిజన్ నుండి నూతనంగా ఐఎన్టీయూసీ యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండి.ఫయాజ్, కోశాధికారి గబ్బెట సుధాకర్‌ను నియమించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరాంజనేయులు,రవీందర్ రెడ్డి, పెద్దిరెడ్డి, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఒడ్డేపల్లి యాదగిరి, భోసాని రాజ్ కుమార్, క్రిష్ణంరాజు, రమేష్, గిరి, సతీష్, అరుణ, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు. .

## సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

టిఎస్‌సిపిఎస్‌ఈయు మండల శాఖ తరుపున మండలానికి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ను సన్మానించటం జరిగింది. అదే విదంగా పాత పెన్షన్ సాధనకై జూలై 16 తారీకు నుండి మొదలై జూలై 20వ మన బయ్యారం మండలానికి సంకల్ప రథ యాత్ర వస్తున్న సందర్భంగా పోలీస్ శాఖ యొక్క సహకారం ఉండాలని కోరుతూ, సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ వారి సాకారం తప్పకుండ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, రామారావు, దస్తగిరి, రవి, రాజు, రంజిత్, నాగరాజు, ఫారెస్ట్ శాఖ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### ఆగస్టు 4న ఛలో హైదరాబాద్ - ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా అనేక మున్సిపాలిటీలలో సుమారు 50 వేల మంది కార్మికుల కు కనీస వేతనం అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ పరిధిలో జరిగిన మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశానికి ఆయన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మంగళపల్లి ప్రసాద్, అర్వపల్లి వెంకన్నలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని మోడీ, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వాలు కార్మికులను పొగడ్తలతో, సన్మానాలతో కాలం గడుపుతున్నారని, కానీ వాళ్లకు కడుపునిండా తిండి తినే వేతనం కావాలన్నారు. మనుషులు ఎవరూ చేయలేని పనిని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వటానికి పాలకులకు వచ్చే ఇబ్బందేమిటి అని అన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఆగస్టు 4న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు, కోటీశ్వరులకు వేలకోట్ల అప్పుల మాఫీ, వడ్డీ మాఫీ చేస్తూ మురికి పని చేసే కార్మికులకు మాత్రం వేతనాల పెంచమంటే పాలకులు ఎందుకు సిద్ధం కావడం లేదని ప్రశ్నించారు. కరోనా లాంటి ప్రాణాంతక వ్యాధులు తీవ్రంగా ఉన్న రోజులలో సైతం ప్రాణాలకు తెగించి పనిచేశారని వారికి వేతనంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెప్పులు, కొబ్బరినూనెలు, బ్లౌజులు, చీపురులు, బట్టలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగళపల్లి నరసింహ, శేఖర్, వెంకన్న, చంద్రయ్య, యాకయ్య,లక్ష్మి వెంకటమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనంకై ఆగస్టు 4న కార్మిక గర్జన జయప్రదం చేయండి

### ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్రంలో సుమారు 600 కస్తూరిబా గాంధీ స్కూల్స్‌లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని ఆగస్టు 4న హైదరాబాదులో జరగబోయే కార్మిక గర్జనను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నెల్లికుదురులోని కస్తూరిబా గాంధీ నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలపై సర్వే నిర్వహించి అనంతరం సంబంధిత కరపత్రం శనివారం ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం కస్తూరిబా గాంధీ స్కూల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఎందుకు అమలు చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈఎస్ఐ,పిఎఫ్,ఎనిమిది గంటల పని,ఆదివారం సెలవు అమలుకై ఆగస్టు 4న జరుగు కార్మిక గర్జనను జయప్రదం చేయాలని అన్నారు. హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద అన్ని వర్గాల కార్మికులు తమ సమస్యల పరిష్కారానికై వేలాది మంది కార్మికులతో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసిన నాలుగు లేబర్ కోడ్స్‌లను ఉపసంహరించుకోవాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలుచేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని అన్ని వర్గాల కార్మికులలో విస్తత ప్రచారాన్ని సాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత పద్మ లక్ష్మి వెంకటమ్మ కళ్యాణి విజయ, ఇరుగు అనిల్ పాల్గొన్నారు.

## సందడిగా గోరింటాకు సంబరాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గోరింటాకు సంబరాలు నిర్వహించారు.ఆషాడంను పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీదేవి పూజను సాంప్రదాయ పద్ధతులతో జరుపుకున్నారు ఉన్న ముత్తైదువులకు పసుపు, కుంకుమ, గోరింటాకు ఇచ్చి వేడుక జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవంలో మహిళలతో పాటు చిన్నారులు పాల్గొని గోరింటాకు ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడిందన్నారు. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయన్నారు. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుందని, ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయన్నారు.సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ప్రేమ అభిమానాలు పంచుకోవచ్చని, బలగాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు రజిని, ఝాన్సీ, లక్ష్మి, మంజుల, విజయ, రజిత, మణెమ్మ, మాధవి , సబిత, నీలమ్మ నాగమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్ రావు ను కలిసిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అమెరికాలోని పెన్సిల్వేనియా కాన్ఫరెన్స్ హాలులో జరిగిన తానా సభలకు హాజరై 10 రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

## విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలి

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోషన్న తెలిపారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బరిగలపల్లిలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం(పీటీఎం) శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల యొక్క సలహాలు, సూచనలు తీసుకోన్నారు. ఈ సంవత్సరం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి తీసుకోబోయే, తీసుకుంటున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. వీటి కొరకు తల్లిదండ్రులను సహకరించాలని, విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు సమయానికి 100 శాతం హాజరు అయ్యేవిధంగా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనికి తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ మా విద్యార్థుల ప్రగతి మాకు ముఖ్యం, మేము తప్పకుండా పాఠశాల అభ్యున్నతికి మా విద్యార్థుల ప్రగతికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పఠన పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థుల(అక్షిత, మనశ్విని, లిఖిత, శ్రావ్య శ్రీ,రొజీలిన్, యృమనుశ్రీ, శ్రీవల్లి శ్రీనాథ్,నేహ) ప్రథమ ద్వితీయ బహుమతులను పుస్తకాలు, పెన్నుల రూపంలో పాఠశాల చైర్మన్ కాగిత రమేష్, సర్పంచ్ గరిగ లత నర్సింగరావు, తల్లిదండ్రుల చేతుల మీదుగా అందరికీ అందించారు. ఇంత చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులైన నర్సింగరావు, బిక్షపతి, శ్రీధర్, నరేష్, మౌనిక, విజయలక్ష్మి, స్వప్న, శ్రీలత స్వరూప, సుధలు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయ దారులపై కేసులు నమోదు

నవతెలంగాణ-వాజేడు

చత్తిష్ ఘడ్ రాష్ట్రం నుండి అక్రమంగా గుడుంబా విక్రయాలు చేసి వాజేడు మండలానికి తరలించి చిన్నగొల్లగూడెం గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని సమాచారం మేరకు శనివారం పేరూరు పోలీసులు దాడులు జరిపి ఎస్కే దాదా సాహెబ్,ఎస్కే సలీమ్, తాటి లక్ష్మి, చిన్నగొల్లగూడెం అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి గుడుంబాను స్వాధీనం చేసుకోని, వారిపై కేసులు నమోదు చేసినట్లు పేరూరు ఎస్సై రుద్ర హరీష్ తెలిపారు.



## బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

### టీఎస్ ఏటిఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం నూతన పి.ఆర్.సిని ఏర్పాటు చేయాలని టీఎస్ ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్ లో మహబూబాబాద్ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ ఖాళీలను ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీలను నింపకుండా వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ట్రైబల్ వర్కర్ డిపార్ట్మెంట్లో ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న సబ్జెక్టు ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు డిప్యూటేషన్ పై పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీని ద్వారా ఏజెన్సీలో విద్యారంగం కుంటుపడే అవకాశం ఉందని దీన్ని విరమించుకోవాలని అన్నారు. షెడ్యూల్ ఏరియాలో జీవో నెంబర్ మూడు స్థానంలో చట్టం తీసుకువచ్చి 100% స్థానిక ఆదివాసి నిరుద్యోగులతో అన్ని రకాల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా సిద్దబోయిన బిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా మాడే రామాకష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు విజయశాంతి, ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కరరావు, ప్రచార కార్యదర్శి చుంచు రవీందర్ రావు, కోశాధికారి పూనెం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు వాసం కష్ణ, కార్యదర్శులుగా ఈసం వెంకటేశ్వర్లు, కల్తీ రామకష్ణ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోకాళ్ళ రామచంద్రు, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్ బాబు, శ్రీనివాస్, దస్తగిరి, రవికుమార్, రమేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీతపల్లి కష్ణ, వట్టం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలకు ఉత్తమ సేవా పతకం

### అభినందించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో అదనపు ఎస్పి (ఏఆర్ )గా విధులు నిర్వహిస్తున్న బొంగోని సదానందం తన విధులలో కనబరిచిన అంకిత భావం నిజాయితీతో కూడిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ అవార్డు ప్రకటించింది. ప్రస్తుతం అదనపు ఎస్పిగా విధులు నిర్వహిస్తున్న సదానందం 1992వ ఆర్ఎస్ఐ బ్యాచ్ కు ఎంపిక కాగా తన సర్వీసులో అనేక మైలురాళ్లను దాటారు. 1993 లో గ్రేహౌండ్స్ ట్రైనింగ్ చేశారు.1997లో బీహార్ లో ఎక్స్ప్లోజిస్ ట్రైనింగ్ లో నైపుణ్యం సాధించారు. 2003లో ఎన్ఎస్జి కమాండో ట్రైనింగ్ వంటి పలు వత్తి పరమైన ట్రైనింగ్ విజయవంతంగా చేసారు. నిరుపేద పోలీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగార్థులుగా తీర్చి దిద్దడంలో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహెూత్తర శిక్షణ కార్యక్రమానికి (సుమార్గ్ )ఇంచార్జి గా వ్యవహరించి 1000 మంది అభ్యర్థులు శిక్షణకు హాజరు కాగా 350 మందిని వివిధ రంగాలలో ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన 1000 మంది విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ వరంగల్ (ఎన్ఐటి) నందు కంప్యూటర్ స్కిల్స్ ఫిట్టింగ్, వెల్డింగ్ లాంటి టెక్నికల్ స్కిల్స్‌లో శిక్షణ ఇప్పించారు.ఉత్తమ సేవ పథకంకు ఎంపికైనందున జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూర్నాగారం లు సదానందం ను శనివారం శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ బొంగోని సదానందం మాట్లాడుతూ తనకు ఈ అవార్డు దక్కినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవార్డు రావడానికి సహకరించిన డీజీపీ, జిల్లా ఎస్పీలకు తన కృతజ్ఞతలు తెలిపారు.

## నులిపురుగుల నిర్మూలన పై నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

నులిపురుగుల నిర్మూలనపై నిర్లక్ష్యం తగదని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మాత్రలు వేయాల్సిందేనని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 15వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు చేపడుతున్న కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్న వయసులో పిల్లల ఆరోగ్యం పై సరైన దష్టి పెట్టకపోతే చిన్న జబ్బులే చివరికి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఏర్పడుతుందని అందుకే వారి ఆరోగ్యం కొరకు 19 ఏళ్ల లోపు వారందరికీ జాతీయ నులిపురుగుల నిర్మూలన ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. జిల్లాలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులు 36వేల 68 మంది ఉన్నారని ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరముల చిన్నారులకు మాత్రం మాత్రలను పొడిచేసి నీటితో తాగించాలన్నారు. ఆరు సంవత్సరంల నుండి 10 సంవత్సరంలలోపు వారు 51998 మంది 11 సంవత్సరముల నుండి 19 సంవత్సరంల లోపు వారు 88 వేల 40 మంది మొత్తంగా ఒక లక్ష 76 వేల 106 మందికి అందజేయాలన్నారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివద్ధి మెప్మా మున్సిపాలిటీ విద్యాశాఖలు సంయుక్తంగా సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.అల్బెండజోల్ మాత్రలు వేసుకోకపోతే పొట్టలో నులిపురుగులు ఏర్పడి రక్తహీనతకు దారి తీస్తాయన్నారు.పిల్లల్లో ఆకలి మందగించడం విరోచనాలు కావడం బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు సందర్శిస్తూ ప్రతి ఒక్కరికి నులిపురుగు నిర్మూలన మాత్రలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఉప వైద్య శాఖ అధికారులు డాక్టర్ అంబరీష, మురళీధర్ మలేరియా అధికారి సుధీర్ రెడ్డి డాక్టర్ రాజకుమార్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి హైమావతి సిడిపివోలు డేబోరా, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలియం డీలర్ షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి పెట్రోల్ పంపులను మహబూబాబాద్ జిల్లా లో నిర్వహించుటకు అర్హత గల ఆదీకత డీలర్ల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు, షరతులు, బ్రౌచర్ ఇతర వివరాలకు వెబ్సైట్‌లో లభించనున్నట్లు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించుటకు ఆఖరి తేదీ. 27/9/2023 గా ఆ ప్రకటనలో తెలియజేశారు.